# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 19, మే 2024 | 16 పేజీలు




## రాష్ట్రంలో బీజేపీ ప్రభంజనం

కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి



16లో...

- మిల్లుల్లోనే మూలుగుతున్న టెండర్ ధాన్యం
- దిగుమతికి నిరాకరిస్తున్న మిల్లర్లు
- మందకొడిగా సాగుతున్న కొనుగోళ్ళు
- తరుగు పేరిట రైతులకు తప్పని శరగోపం

వివరాలు 2లో..

**భువనగిరి, ప్రభాతవార్త :** ముచ్చటగా మూడు నెలలు గడిచిపోతున్నా యాదాద్రి భువనగిరి జిల్లాలో కోట్లాది రూపాయలు విలువ చేసే టెండర్ ధాన్యం యాదాద్రి జిల్లాలో మిల్లుల్లోనే మూలుగుతున్నాయి. ఫిబ్రవరి నెలలో టెండర్ దక్కించుకున్న సంస్థ వాస్తవంగా ఈ నెల 23 లోపు ధాన్యాన్ని సదరు మిల్లుల నుంచి ఎగుమతి చేసుకోవాల్సి ఉంది. ఇదిలా ఉండగా ఆరు గాలం చెమటోడ్చి పండించిన ధాన్యాన్ని ఎగుమతి చేయడానికి కొనుగోలు కేంద్రాల నిర్వహకులు పడరాని పాట్లు పడుతున్నారు.అందుబాటులో మిల్లులు ఉన్నా ధాన్యాన్ని ఎందుకు దిగుమతి చేసుకోవడం లేదంటూ గుండాల, మోత్కూరు, ఆలేరు, అడ్డగూడూరు, ఆత్మకూరు(ఎం), వలిగొండ, ఆలేరు, భువనగిరి, బీ.బీ.నగర్ తదితర మండలాల పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వహించే ఏజెన్సీ నిర్వహకులకు మిల్లర్లలను నిలదీస్తుంటే తమకు మిల్లుల కెపాసిటీ లేకుండా అడ్డగోలుగా దించుకోమంటే తాము ఎలా దించుకుంటామని మిల్లర్లు వాపోతున్నారు.

# ఎక్కడి ధాన్యం అక్కడే



# ఎమ్మెల్సీ ఓటర్ల జాబితా విడుదల





- 203 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు
- ఎన్నికల అధికారులు, సిబ్బంది నియామకం
- శిక్షణ ఇచ్చేందుకు చర్యలు
- ఊపందుకున్న అభ్యర్థుల ప్రచారం

2లో...

**ప్రభాతవార్త, సూర్యాపేట:** నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్టబద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు పూర్తికావిస్తున్నారు. ఈ నెల 27న పోలింగ్ జరగనున్న పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేయటము తదితర పనుల్లో అధికారులు తల మునకలయ్యారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా రెండు రోజులుగా ఆయా తహశీల్ధార్ కార్యాలయాల నోటీసు బోర్డులపై ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలను ప్రదర్శించారు. శనివారం పలు మండలాల్లో ఓటర్ల జాబితాలను తహశీల్ధార్‌లు నోటీస్ బోర్డ్‌లపై ఉంచారు. ఓటర్లకు పోల్ చిట్టీల పంపిణీ ప్రారంభించారు. ఇంటింటికి వెళ్లి ఓటు హక్కు కలిగిన పట్టభద్రులకు పోల్ చిట్టిలను అందజేస్తున్నారు. ఓటర్లు తక్కువ సంఖ్యలో ఉండటంతో ఒకటి రెండు రోజుల్లో పోల్ చిట్టీల పంపిణీ పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.



- ఇరుకు భవనంలో అరకొర సౌకర్యాలతో నెట్టుకొస్తున్న సిబ్బంది
- పార్కింగ్ స్థలం లేక నానా అవస్థలు

# అద్దె భవనంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం



**బీబీనగర్, ప్రభాతవార్త :** రాష్ట్ర రాజదాని హైద్రాబాద్ మహా నగరానికి కూత పెట్టు దూరంలో యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం పారిశ్రామిక పాత్రంగా, రియల్ ఎస్టేట్ వ్యాపారానికి కేంద్ర బింధువుగా మారిన బీబీనగర్‌లో సిరులు కురిపించే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి సొంత భవనం లేదు. దీంతో విధుల పరంగా కార్యాలయ సిబ్బంది, రిజిస్ట్రేషన్ల కోసం వచ్చే ప్రజలు అనేక రకాలుగా ఇబ్బంది పడుతున్నారు. బీబీనగర్ బస్ రిజిస్ట్రార్ కార్యాలయం 2007లో ఏర్పాటు అయినప్పటి నుంచి నేటి వరకు 17 సం.రాలుగా ఇరుకైన అద్దె భవనంలోనే కొనసాగిస్తున్నారు. నిత్యం వందలాది రిజిస్ట్రేషన్లు జరుగుతాయి. క్రమ విక్రయ దారులు వందల సంఖ్యలో కార్యాలయానికి వస్తుంటారు. 2వ పేజీలో...

# ఎమ్మెల్సీ ఓటర్ల జాబితా విడుదల

మొదటి పేజీ తరువాయి

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1,65,778 మంది ఓటర్లు ఉన్నారు. సూర్యాపేట జిల్లాలో పురుషులు 51,370 మంది, మహిళలు 29,189 మంది మొత్తం 80,559 మంది ఓటర్లు నమోదయ్యారు. ఎక్కువగా ఓటర్లు నల్లగొండ జిల్లాలో నమోదు కాగా తక్కువగా యాదాద్రి భువనగిరి జిల్లాలో నమోదయ్యారు. థర్డ్ జెండర్ ఒక్కరు కూడా లేరు. మహిళల కంటే పురుషులు ఎక్కువ ఓటర్లుగా నమోదయ్యారు. పోలింగ్ నిర్వహణకు గాను ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 203 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. సూర్యాపేట జిల్లాలో 71, నల్లగొండలో 95, యాదాద్రి భువనగిరి జిల్లాలో 37 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అధికారులు ఎప్పటికప్పుడు కేంద్రాలను పర్యవేక్షిస్తూ తగిన సౌకర్యాలు కల్పించాలని సూచిస్తున్నారు. ఎన్నికల సిబ్బందికి, ఓటర్లకు ఇబ్బంది కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. బ్యాలెట్ బాక్స్‌లను సిద్ధం చేస్తున్నారు. పోలింగ్ రోజున ఓటర్లకు ఇబ్బంది కలగకుండా పోల్ చిట్టిలలో పూర్తి సమాచారాన్ని ఉంచుతున్నారు. ఓటరు పేరు, సీరియల్ నెంబర్, అడ్రస్సు, పోలింగ్ కేంద్రం చిరునామా, పోలింగ్ తేదీ తదితర వివరాలను పోల్ చిట్టిలలో పేర్కొన్నారు. దీంతో ఓటర్లకు పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు వేయడం తేలిక అవుతుంది. ఇది ఇలా ఉండగా ఎన్నికల అధికారులు, సిబ్బందిని నియమించారు. పోలింగ్ అధికారులు, సెక్టోరియల్ అధికారులు, అదేవిధంగా మండల స్థాయిలో ఎస్ఎస్‌టి, విఎస్‌టి అధికారులను కూడా నియమించారు. అధికారులు, సిబ్బందిని నియమించడంతో శిక్షణ ఇచ్చేందు కు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. రెండు రోజుల్లో శిక్షణా కార్యక్రమాన్ని పూర్తిగా వించి సిబ్బందిని ఎన్నికలకు సిద్ధం చేయనున్నారు. ఇది ఇలా ఉండగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వారంతా ఓటర్లుగా తమ పేర్లను నమోదు చేయించుకోలేదు. దీంతో ఓటర్ల సంఖ్య తగ్గింది. ఓటర్ల నమోదుకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించి నప్పటికీ నిర్ణయించిన గడువులోపు అర్హులు దరఖాస్తులు చేసుకోలేదు. దీంతో అర్హత ఉండి కూడా ఓటర్లుగా నమోదు కాలేకపోయారు. శాషనసభ పార్ల మెంట్ ఎన్నికల సందర్భంగా ఓటు హక్కును పొందేందుకు అధికారు లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు విస్తృతంగా ప్రచారం చేసి ప్రజలను చైతన్యపరిచారు. దీంతో 18 సంవత్సరాలు నిండిన వారంతా ఓటు హక్కును పొందారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిషయానికి వచ్చేసరికి పూర్తిస్థాయి లో ప్రచారం జరగలేదు. పని ఒత్తిళ్ల కారణంగా పలువురు గ్రాడ్యుయేట్స్ ఓటు హక్కు పొందేందుకు దరఖాస్తులు చేసుకోలేదు. అంతేకాకుండా వారిని అంతగా చైతన్య పరచలేదు. దీంతో ఉమ్మడి జిల్లాలో ఎమ్మెల్సీ ఓటర్ల సంఖ్య తగ్గింది. ఇది ఇలా ఉండగా వివిధ పార్టీల అభ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. వారం రోజులు మాత్రమే సమయం ఉండడంతో సన్నాహక సమావేశాల నిర్వహణతో పాటు ఓటర్లను కలిసి ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థులు కోరుతున్నారు. మొబైల్స్ ద్వారా కూడా కాల్ చేసి చెప్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డి ప్రచార పర్వంలో మునిగి తేలుతున్నారు. 12 జిల్లాల్లో విస్తృతంగా పర్యటిస్తూ ఓటర్లను కలుస్తున్నారు. ప్రధాన రాజకీయ పక్షాలు ఎమ్మెల్సీ ఉప ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రచారంలో దూసుకుపోతున్నారు. కాగా ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ పోలింగ్ సందర్భంగా ఓటర్లకు ఎడమచేతి చూపుడు వేలుకు బదులుగా మధ్య వేలుకి ఇండే లేబుల్ ఇంకు సిరా గుర్తును పెట్టాలని కలెక్టర్ ఎస్. వెంకట్రావు తెలిపారు. ఈ నెల 13న లోక్‌సభ పోలింగ్ జరిగినందున ఓటర్లకు ఎడమ చేతి చూపుడు వేలుపై ఇదివరకే ఇన్ డిలేబుల్ సిరా పెట్టటం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్సీ పోలింగ్ సందర్భంగా పట్టభద్రులు ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు వచ్చినప్పుడు అధికారులు సిరా పెట్టిన విషయాన్ని గుర్తించాలన్నారు. ఎన్నికల ప్రవర్తన వియమావళి 49కె ప్రకారం వేలు వియమం మిస్ అయితే 1961 వర్తింపచేయడం జరుగుతుందన్నారు. ప్రిసైడింగ్, పోలింగ్ అధికారులు ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ రోజున ఓటర్ల ఎడమ చూపుడు వేలును పరిశీలించి సిరా పెట్టాలని కలెక్టర్ వెంకట్రావు సూచించారు.

# ఎక్కడి ధాన్యం అక్కడే ...

మొదటి పేజీ తరువాయి

గత ప్రభుత్వ హయాంలో పండించిన ధాన్యాన్ని దిగుమతి చేసుకోవడానికి మిల్లుల సామర్థ్యం లేకపోతే ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుని రైతుల కన్నీళ్ళ కష్టాలు తూడిచే ప్రయత్నం చేశారు. కాగా ప్రస్తుతం మాత్రం మిల్లుల సామర్థ్యం లేదని ఒకవైపు తమకు బిల్లుల ట్యాగింగ్ లేదని మరోవైపు మిల్లర్లు మొండికేస్తుండడంతో లారీలో ఎత్తిన ధాన్యాన్ని ఎక్కడ దిగుమతి చేయాలో తెలియక అటు లారీ యాజమాన్యాలు, ఇటు కొనుగోలు కేంద్రాల నిర్వహకులు తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు. వాస్తవంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 3.50లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లులో స్టాక్ చేసుకునే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది. ఇదిలా ఉండగా .. 2022 -2023 యాసంగి సీజన్‌లో సుమారుగా 1.88 లక్షల మెట్రిక్ ధాన్యం మిల్లులో ఉండగా ఫిబ్రవరి నెలలో ప్రభుత్వం నిర్వహించిన టెండర్‌లలో ఒక సంస్థ దక్కించుకుంది. క్వింటా ధాన్యానికి రూ.2వేల చొప్పున ప్రభుత్వానికి చెల్లించేలా ఒప్పందంలో కుదుర్చుకున్నారు. ముచ్చటగా మూడు నెలలు గడిచిపోతున్నా సదరు 1.88 మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లులల్లో మూలుగుతున్నాయి. ఇదిలా ఉండగా ... యాసంగి సీజన్‌లో ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా 323 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికి ఆశించిన స్థాయిలో కొనుగోలు లేకపోవడంతో కొనుగోలు కేంద్రాలలోనే రైతులు విసిగి వేసారి అడ్డికి పావుశేరు ప్రైవేటు వ్యాపారులకు అమ్ముకున్న సంఘటనలు ఈ ప్రాంతంలో కోకొల్లలుగా ఉన్నాయి. ఇంతటి ఆగమ్యగోచర పరిస్థితుల నడుమ అన్నమో రామచంద్ర అంటున్న అన్నదాతల గోడు పరిష్కరించే నాధుడే కరువ్వడంతో రోజుల తరబడి తూకాలు వేయాల్సిన ధాన్యపు రాశులు కళ్ళాలోనే నిరీక్షిస్తున్నాయి. ఇదిలా ఉండగా ... గతంలో కొనుగోలు చేసిన ధాన్యంలో 50 శాతం కూడా కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్ళు చేయకపోయినప్పటికి తూకాలు వేసే ఆరకొర బస్తాలను సైతం ఎగుమతి చేయడానికి కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ఆపసోపాల పాలు అవుతున్నారు. వాస్తవంగా గుండాల మండల కేంద్రంలో లక్షల రూపాయలతో నిర్మించిన సబ్ మార్కెట్ యార్డ్ గోదాముల రేకులు గత సంవత్సరం అకాల వర్షాలకు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. వాస్తవంగా ఈ ధ్వంసమైన గోదాములను యుద్ధప్రాతిపదికన మరమ్మత్తులు చేస్తే గుండాల మండలం పరిదిలోని సగం గ్రామాల ధాన్యాన్ని ఈ గోదాములో నిల్వ చేసే అవకాశం ఉండేది. వీటిపై అధికారులు దృష్టి సారించకపోతుండడంతో ఈ మండలంలో తూకాలు వేసిన ధాన్యాన్ని మిల్లర్లు కొనుగోలు చేసి దిగుమతి చేయడానికి తీవ్ర ఇబ్బందులకు గురి కావాల్సిన దుస్థితి నెలకొంది. ఇప్పటి వరకు జిల్లాలో రూ.524 కోట్లు విలువ చేసే 2,39వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఖరీదు చేసినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో మాత్రం బస్తాకు కిలో చొప్పున తరుగు కటింగ్ చేస్తేనే తమ మిల్లుల్లో ధాన్యం దించుకుంటామని మిల్లర్లు ధాన్యాన్ని ఎగుమతి చేయకముందే కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు తేల్చి చెపుతుండడంతో బక్కచిక్కిన బక్క రైతులు నెత్తి నోరు బాధుకుంటున్నారు. ఇపటికే యాదాద్రి జిల్లాలో కొన్ని మండలాల పరిధిలో కొనుగోలు కేంద్రాలకు వచ్చిన దాన్యాన్ని తరుగు పేరిట క్వింటాకు కిలో, రెండు కిలోల చొప్పున తరుగు కింద కటింగ్ చేస్తూ ట్రక్ షీట్లు కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు అప్పజెప్పారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లాలో ధాన్యం దిగుమతికి నిల్వ సామర్థ్యం సమస్య వెంటాడితే జిల్లా పరిధిలో లక్షల రూపాయలతో నిర్మించిన రైతు వేదికలను ఉపయోగించుకుని సకాలంలో కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని తూకాలు చేసి రైతులను ఆదుకోవాలని మోత్కూరు మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ గిరికత్తుల శ్రీనివాస్‌గౌడ్ జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.

# అద్దె భవనంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం





మొదటి పేజీ తరువాయి

వసతి సౌకర్యాల పరంగా నిత్యం ఇబ్బందులు పడాల్సి వస్తుంది. అయితే ఇంత కాలం అన్ని విధాలుగా అనుకూలమైన స్థలం దొరకని కారణంగా పక్కా భవనానికి నిధుల విడుదల ఆలస్యం అవుతోందని సంబంధిత అధికారులు ఇంత కాలం చెప్పుకుంటూ వస్తున్నారు.

**స్థలం ఇచ్చి ఏడేళ్లు అయినా..**

సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయానికి స్థలం దొరక్క ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న పట్టణానికి చెందిన మంగ మల్లయ్య అనే రైతు ఆయన కుమారుల సహకారంతో తనకున్న భూమిలో కొంత సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయానికి ఉచితంగా స్థలం ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. పట్టణంలోని బ్రాహ్మణపల్లి గ్రామ రోడ్డులో సుమారు రూ.1.50 ఓట్ల విలువచేసే 506 గజాల స్థలాన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పేరిట 2016 సెప్టెంబర్ 1న రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చాడు. దీంతో సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయానికి స్థల సేకరణ ఇబ్బంది తొలగిపోయింది. స్థలం ఇచ్చి ఏడేళ్లు అవుతున్నా నేటికీ నిధులు మంజూరు కాకపోవడంపై ప్రజల నుంచి విమర్శలు వ్యక్తమౌతున్నాయి. 2016 జూన్ నెలలో రాష్ట్ర వ్యాప్తంగా కార్యాలయాలను ప్రబుత్వం గుర్తించి ఒక్కో భవనాన్ని రూ. 84 లక్షలతో నిర్మించేందుకు నిర్ణయించిన జిఓ నెంబర్ 12ను విడుదల చేసింది. అయితే ప్రభుత్వం ఎంపిక చేసిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు లేని జాబితాలో బీబీనగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం లేకపోవడంతో అప్పుడే స్థానికుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. 2007 అక్టోబర్ నుంచి అద్దె భవనంలోనే సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని కొనసాగిస్తూ కొన్ని నెలల క్రితం వరకు నెలకు రూ.5412ల అద్దె చెల్లిస్తున్నారు. కార్యాలయం ఇరుకు భవనంలో కొనసాగడంతో కార్యాలయానికి వచ్చే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. కార్యాలయంలో వసతులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వానికి కాసులు కురిపించే సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం అద్దె భవనంలో కొనసాగడం పట్ల తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. కార్యాలయం చుట్టూ పక్కల భవనాలు ఉండటంతో వాహనాలు నిలిపేందుకు స్థలం లేక తీవ్ర ఇబ ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. బీబీనగర్ పట్టణంలోకి ప్రవేశించేందుకు ఇదే దారి ప్రధానదారి కావడంతో వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. దీనికి తోడు కార్యాలయానికి వచ్చే వాహనాలతో ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వసుతంది. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి నూతన భవనాన్ని నిర్మించాలని కోరుతున్నారు.




# వర్షాలు పడుతున్నా నేపథ్యంలో ప్రయాణం సమయంలో వాహన దారులు జాగ్రత్తలు తీసుకోవాలి

## జిల్లా ఎస్పీ చందనా దీప్తి



**నల్లగొండ, ప్రభాతవార్త, ప్రతినిధి:** జిల్లాలో ఈదురు గాలులతో పడుతున్నా వర్షాల దృష్ట్యా వాహనదారులు, ప్రయాణికులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ప్రయాణ సమయంలో ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయాణ సమయంలో రోడ్లపై వర్షం నీరు చేరడం వల్ల వాహనాలు అదుపు తప్పి రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నది. కాబట్టి వాహనాలు అతి వేగంగా నడపవద్దు అని అన్నారు. వర్షం పడే సమయంలో ప్రయాణాలు చేయకుండా వీలైతే వాయిదా వేసుకోవాలి. వాతావరణ తడిగా ఉన్నందున కరెంట్ స్థంబాల వద్దకు వెళ్ళకుండా ఉండాలని అన్నారు. అలాగే ఈదురు గాలులు బాగా వీస్తున్న క్రమంలో వ్యవసాయ పనుల్లో ఉన్న రైతులు వర్షం పడే సమయంలో బారి వృక్షాల కింద నిలపడకుండా ఉండాలని అన్నారు. అత్యవసర సమయంలో సహాయం కొరకు డయల్ 100కి కాల్ చేయగలరని అన్నారు.

# సేవా సంస్థల చేయూత ఆత్మస్థైర్యాన్ని కలిగిస్తుంది: ఆర్డీఓ శేఖర్‌రెడ్డి

చౌటుప్పల్, మే 18 (ప్రభాతవార్త)

దివ్యాగులకు సేవా సంస్థలు అందిస్తున్న చేయూతతో వారిలో ఆత్మస్థైర్యాన్ని మరింత పెంచుతుందని చౌటుప్పల్ ఆర్డిఓ శేఖర్‌రెడ్డి అన్నారు. రిలయబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో చౌటుప్పల్, సంస్థాన్‌నారాయణపురం, చండూరు, వలిగొండ మండలాలకు చెందిన కండకాల క్షిణత వ్యాధి బాధితులకు రూ.2 లక్షలతో సమకూర్చిన నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని ఆర్డిఓ శేఖర్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కండరాల క్షిణత వ్యాధి అరుదుగా వస్తుందని, దీనికి ఇప్పటి వరకు చికిత్స లేదని, పరిశోధనలు జరగుతునా న్నయన్నారు. వారు జీవితంలో పడుతున్న బాదలు భరించరానివన్నారు. ట్రస్టు వారిని ఆదుకోవాలన్న లక్ష్యంతో సరుకులను సమకూర్చడం అభినందనీమన్నారు. రియలబుల్ ట్రస్టు చైర్మన్ తుపాకుల రవి మాట్లడుతూ దేవుడి ప్రేమను అందరికీ పంచేందుకు తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. కరోనా, వరదల సమయంలో వేల మందికి నిత్యవసర సరుకులు, ఆహారం అందించామన్నారు. నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు




సహాకారం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మనాన్న అనాధ ఆశ్రమ నిర్వాహకుడు గట్టు శంకర్, సామాజిక కార్యకర్త ఆముదాల పరమేష్, సివియర్ డిజబులిటీ పర్సన్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు కత్తుల బాలక్రిష్ణ, ట్రస్టు ప్రతినిధులు సుధీర్, సామాజిక కార్యకర్తలు సుక్క సుదర్శన్, వేణుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవిమాత జయంతి వేడుకలు

చౌటుప్పల్, మే 18 (ప్రభాతవార్త)



ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి మాత జయంతి వేడుకలను స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో శనివారం మండల, పట్టణ ఆర్యవైశ్య సంఘంల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చన తదితర ధార్మిక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు-సంధ్య, కౌన్సిలర్ కాంసెట్టి శైలజ-భాస్కర్‌గుప్తా, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కాంసెట్టి చంద్రశేఖర్-శ్రీదేవి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్మన్ కల్వ సుజాత, ఊర కృష్ణమూర్తి, ఉప్పల కృష్ణమూర్తి, గుడిపాటి రవి సునిత, అశోక్, శ్రీనివాస్, కటికం ప్రశాంత్, నాంపల్లి రమేష్, సముద్రాల సత్యనారాయణ, నీళ రమేష్‌గుప్తా, చింతల సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి : పడమటి జగన్మోహన్‌రెడ్డి

బీబీనగర్, మే 18 (ప్రభాతవార్త)



రైతులు పండించిన ధానా న్యన్ని వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని భట్టుగూడెం, చిన్నరావులపల్లి గ్రామల్లోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యాన్ని తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు రాజేందర్, బిజెపి మండల అధ్యక్షులు ఇంజమూరి ప్రభాకర్, మాజీ అధ్యక్షులు జంగారెడ్డి, ఎస్టీ మోర్చా అధ్యక్షులు రాజు నాయక్ తదితరులున్నారు.

## బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యునిగా కడవేరు పాండు

చౌటుప్పల్, మే 18 (ప్రభాతవార్త)



బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులుగా పట్టణానికి చెందిన కడవేరు పాండును నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షుల పాశం బాస్కర్ నియామక పత్రాన్ని శనివారం అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. కాగా తన నియామకానికి సహకరించిన రామనగోని శంకర్, బత్తుల జంగయ్య, ఆలె చిరంజీవి, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, పోలోజు శ్రీధర్‌బాబు, గుజ్జుల సురేందర్‌రెడ్డి, ఐలయ్య, ధనుంజయ్యలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతిభ చాటిన గురుకుల విద్యార్థినులు

బీబీనగర్, మే 18 (ప్రభాతవార్త)




అన్ని సౌకర్యాలను కల్పించి, మహిళలకు సైనిక శిక్షణ అందించి త్రివిధ దళాల్లో ఆఫీసర్ ఉద్యోగాలకు సిద్ధ చేసే బీబీనగర్ సమీపంలోని సాంఘిక సంక్షేమ సైనిక శిక్షణ మహిళా డిగ్రీ కళాశాలలోని విద్యార్థినులు మరొక్కసారి తమ ప్రతిభను నిరూపించుకున్నారు. ఈ కళాశాల నుంచి ఒకేసారి ముగ్గురు విద్యార్థులు ప్రతిష్టాత్మకమైన ఐఐఎంలలో, మరొక్క విద్యార్థిని ఎన్ఐటీలో ఎంబీఏ సీటు సాధించారు. వారిలో ఆర్.వీణ, నాగ సుప్రితా రాణిలు ఐఎంఎం సంబల్పూర్‌లో, భవన ఐఎంఎం కాశీపూర్‌లో, ఎంబీఏ సీటు సాధించగా, భార్గవి ఎన్ఐటి రూర్కెలాలో సీటు సాధించారు. ఈ విషయాన్ని ఎక్స్ మీడియాలో ప్రకటిస్తూ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి విద్యార్థినులను అభినందించారు. ఈ విషయాన్ని తెలుపుతూ కళాశాల ప్రిన్సిపల్ డా॥రామక పాండురంగశర్మ రానున్న రోజుల్లో తమ విద్యార్థినులు ఉపాధ్యాయుల సహకారంతో మరిన్ని విజయాలను నమోదు చేస్తారని తెలియజేశారు. ఈ సందర్బంగా విద్యార్థినులను ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.

## కమ్మగూడలో టిబి క్యాంపు

...టిబి అవగాహన సదస్సు

**మర్రిగూడ,18మే,ప్రభాతవార్త:** మండలంలోని కమ్మగూడెం గ్రామంలో శనివారం టిబి క్యాంపు నిర్వహించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా టిబి లక్షణాలు ఉన్నవారు తీసుకోవాల్సి ముందు జాగ్రత్త చర్యలను మండల టిబి నోడల్ అధికారి ప్రేమ్ కుమార్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హారిక,సూపర్వైజర్ విజయ, సరిత, మల్లేశ్వరి,ఆశాలు మంజుల రాణి, విజయ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

: రాష్ట్ర వైద్య విదాన పరిషత్ కమిషనర్ అజయ్‌కుమార్

చౌటుప్పల్, మే 18 (ప్రభాతవార్త)



రానున్న వర్షాకాలంలో ముందస్తు వర్షాలు కురుస్తున్న దృష్ట్యా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వైద్య విదాన పరిషత్ కమిషనర్ డా॥ అజయ్‌కుమార్ అన్నారు. శనివారం ఆయన చౌటుప్పల్ సిహెచ్‌సిని సందర్శించారు. ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న సేవలను వార్డుల్లో పర్యటించి పరిశీలించారు. ప్రాంతీయ వైద్య శాల నిర్మాణాన్ని సందర్శించి పరిశీలించారు. డయాలసిస్ విభాగంలోని రోగుల వద్దకు వెళ్లి వారికి అందిస్తున్న వైద్య సేవలను తెలుసుకున్నారు. అనంతరం జిల్లాలోని సామాజిక ఆరోగ్య కేంద్రాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు చిన్నా నాయక్, అలివేలు, వీరన్న, స్వప్న తదితరులున్నారు.

## కుల గణన చేపట్టి బీసి రిజర్వేషన్లు పెంచిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి

సంస్థాన్‌నారాయణపురం, మే 18 (ప్రభాతవార్త)



రాష్ట్రంలో సమగ్ర కుల గణన చేపట్టి జనాభా దామాషా ప్రకారం బిసి రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నర్సింహా కురుమ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో సమగ్ర కుల గణన చేపట్టి కులాల వారిగా జనాభవా లెక్కలు తీసి బిసి రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతామని ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడాలన్నారు. కుల గణన చేపట్టకుండా బిసి రిజర్వేషన్లు పెంచకుండా జూన్ నెలలో స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు ఏర్పాటు చేయడం సరి కాదన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పూర్తి చేయాలి : జెడ్పీ సిఇఓ శోభారాణి

బీబీనగర్, మే 18 (ప్రభాతవార్త)



అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా చేపట్టే పనులను వెంటనే పూర్తి చేయాలని జెడ్పీ సిఇఓ శోభారాణి పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. మండలం లోని 36 పాఠశాలల్లో తాగునీటి గదుల మరమ్మత్తులు, మరుగుదొడ్ల మరమ్మతులు, విద్యుత్ సౌకర్యం పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల కేంద్రంలోని ఉర్దూ మీడియం పాఠశాలను సందర్శించి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎంఈఓ నాగవర్ధన్‌రెడ్డి తదితరులున్నారు.

## వైభవంగా అమ్మవారికి విశేష పూజలు

కోదాడ రూరల్,(ప్రభాతవార్త):

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా ఆలయం నందు శనివారం వేదుకలను ఆలయ అర్చకులు వైభవంగా నిర్వహించారు. వేకువ జాము నుండి సుప్రభాత సేవ, గణపతిపూజ, పంచామృత అభిషేకాలు, తీరొక్క పూలతో పుష్పాలంకరణ, లలితా సహస్రనామం, సాయంత్రం వేళలో పవళింపు సేవ వంటి కార్యక్రమాలు పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తుల నడుమ వైభవంగా నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి వద్ద కుంకుమ పూజలు నిర్వహించారు. కాగా ఆలయానికి వచ్చిన భక్తులకు నాగు బండి వీరయ్య, భద్రమ్మ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యర్ర వెంకటనారాయణ జ్ఞాపకార్థం వేలాది మంది భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా పాల్గొన్న కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ



రెడ్డి, వంగవీటి రామారావు, యర్ర భారతమ్మ, యర్ర శ్రీనివాసరావు, జ్యోతి, చంద్రశేఖర్, అనూష, యర్ర వశిష్ట, గాయత్రి, విదిగ్న చారుహాసిని, పైడిమర్రి వెంకటనారాయణ, దేవాలయ కమిటీ సభ్యులు గరిడేపల్లి లక్ష్మణరావు, కనమర్లపూడి శ్రీను, నాగభూషణం సత్య సాయి సేవా సమితి బృందం తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో 1,313 గ్రాడ్యుయేట్ ఓటర్లు

నడిగూడెం,మే18,(ప్రభాతవార్త :

1,313 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు నమోదయ్యారు. ఈ మేరకు శనివారం ఓటర్ల జాబితాను తహసీల్దార్ కార్యాలయంలో నోటీసు బోర్డుపై ప్రదర్శించారు. ఈ నెల 27న జరిగే ఖమ్మం, వరంగల్, నల్గొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. పురుషులు922 మంది, మహిళలు 391 మంది నమోదయ్యారు. మండల కేంద్రమైన నడిగూడెంలో రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. కేంద్రాల్లో సిబ్బంది, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన సౌకర్యాలను కల్పించారు. అధికారులు ఎప్పటికప్పుడు పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షిస్తున్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

## వెబ్‌సైట్‌లో ఇంటర్ సప్లమెంటరీ హాల్ టిక్కెట్లు

నడిగూడెం,మే18, (ప్రభాతవార్త :

ఈ నెల 24 నుంచి ఇంటర్ మీడియట్ అడ్వాన్స్డ్ సప్లమెంటరీ పరీక్షలు ప్రారంభం కానున్నాయి.రోజు రెండు పరీక్షలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రథమ సంవత్సరం, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5.30 గంటల వరకు ద్వితీయ సంవత్సరం పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు విద్యార్థుల హాల్ టిక్కెట్లను ఇంటర్ బోర్డు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. విద్యార్థులు వెబ్‌సైట్ నుంచి హాల్ టిక్కెట్లను డౌన్‌లోడ్ చేసుకుని పరీక్షలకు హాజరు కావచ్చు. హాల్ టిక్కెట్లలో పొరపాట్లు ఉంటే సంబంధిత కళాశాలల ప్రిన్సిపల్స్‌ను సంప్రదించవచ్చు. ఇంటర్ విద్యార్థులు వివరాలకు వెబ్‌సైట్‌ను పరిశీలించాలని అధికారులు పేర్కొన్నారు.

## గ్రామ పారిశుధ్య పనులను పరిశీలన

..డిపివో సురేష్ కుమార్



**నూతనకల్,18మే,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో జరుగుతున్న పారిశుధ్య పనులను డిపిఓ సురేష్ కుమార్ శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో గ్రామంలో గల మురికి కాలువలను శుభ్రం చేసి మురికి లేకుండా చూడాలని, ప్రతి మూడు రోజులకు ఒక సారి దోమల మందును కొట్టించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామంలో పారిశుధ్య పనులను చేయాలని గ్రామ పంచాయతీ సిబ్బందికి సూచించారు గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించి అనంతరం స్మశానవాటిక ,నర్సరీ , పల్లె ప్రకృతి వనంలను సందర్శించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సత్యవతి, ఫీల్డ్ అసిస్టెంట్ లింగాల మల్లేష్, గ్రామ పంచాయతీ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండలో ట్రాఫిక్ అస్తవ్యస్తం

-వాహనదారుల తిప్పలు



**వలిగొండ ప్రభాతవార్త:** వలిగొండ పట్టణ కేంద్రం రాజీవ్ గాంధీ చౌరస్తాలో ట్రాఫిక్ అస్తవ్యస్తంలో వాహనదారులు అనేక తిప్పలు పడుతున్నారు. సుమారు 200 మీటర్లు ప్రయాణించాలంటే 5-10 నిమిషాలు సమయం పడుతుంది. ఆర్టీసీ బస్సులు రోడ్డుపై నిల్పడం, రోడ్డు ఇరువైపుల తోపుదు బండ్లు, 2 వీలర్ పార్కింగ్ చేయడం, ఆటోల విచ్చల విడి, ప్రయాణికులు, వాహనదారులు అనేక ఇబ్బందులు ఎదురుకొంటున్నారు. భువనగిరి, చిట్యాల వంటి పట్టణాలలో ట్రాఫిక్ అంతరాయం లేదు. వలిగొండ మీదుగా పోవాలంటే పట్టణంలో ట్రాఫిక్ అంతరాయం జరుగుతుందని పలువురు వాహన చోదకులు అంటున్నారు. సంబంధిత అధికారులు దృష్టి సారించి ట్రాఫిక్ నియంత్రణ చేపట్టాలని వాహన చోదకులు, పట్టణ ప్రజలు, స్థానిక వ్యాపార సంస్థల యజమానులు వేడుకుంటున్నారు.

## హరిహర క్షేత్రంలో బ్రహ్మోత్సవాలు

నడిగూడెం,మే18, (ప్రభాతవార్త :

మండలంలోని రత్నవరం గ్రామంలో హరిహర క్షేత్రంలో ఈ నెల 19 నుంచి 21 వరకు మూడు రోజుల పాటు బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. నేడు గణపతిపూజ, మండపారాధన, పంచామృతాలతో శ్రీసీతారామచంద్రస్వామి వారికి అభిషేకాలను నిర్వహించి బ్రహ్మోత్స వాలను ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మూల మంత్ర హోమాలు, శ్రీదేవి, భూదేవి కళ్యాణం, శ్రీవెంకటేశ్వర స్వామి కళ్యాణం, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించనున్నారు. బొడ్రాయికి అభిషేకాలు, ముత్యాలమ్మ, మారెమ్మ, మహంకాళి అమ్మవార్లకు ధూపదీప నైవేద్యాలు చేపట్టనున్నారు. శివపార్వతుల కళ్యాణం నిర్వహించనున్నారు. కార్యక్రమాల నిర్వహణకు దాతలు ముందుకు వచ్చారు. వేద పండితుల మంత్రోచ్ఛరణాల మధ్య కార్యక్రమాలను నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు తగిన ఏర్పాట్లను చేశారు. ఈ సందర్భంగా పలువురు దంపతులు పీటలపై కూర్చొని ఉన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా నిర్వాహకులు ఆలయంలో తగిన ఏర్పాట్లను చేశారు.

## దర్శనానికి వచ్చే భక్తులు జూన్ 1 నుంచి సాంప్రదాయ వస్త్రాలు ధరించాలి

-ఆలయ ఈవో భాస్కరరావు



**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి ఆలయంలో జూన్ 1 నుంచి స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులు ఆర్జిత సేవలో పాల్గొనే భక్తులు సాంప్రదాయ దుస్తులు తప్పనిసరిగా ధరించాలని ఆలయ ఈవో భాస్కరరావు తెలిపారు. స్వామివారి నిత్య కళ్యాణం, సత్యనారాయణ స్వామి వ్రతాలు, జోడు సేవ నిర్వహించే భక్తులతో పాటు బ్రేక్ దర్శనంలో పాల్గొనే భక్తులు సాంప్రదాయ వర్గాలు ధరించాలని తెలిపారు. జూన్ 1 నుంచి ఈ నియమాలు కచ్చితంగా అమలు చేయనున్నట్లుగా తెలిపారు. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులు సహకరించాలని కోరారు..

## తుర్కపల్లి మండల వాసికి పీహెచ్డీ డిగ్రీ రావడం హర్షనీయం

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం ధర్మారం గ్రామపంచాయతీ పరిధిలోని కర్నల గడ్డ తండాకు చెందిన జి.మంగతుకు పిహెచ్డీ రావడం హర్షనీయమని ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలోని అర్థశాస్త్ర విభాగంలో డాక్టర్ కృష్ణారెడ్డి అసోసియేట్ ప్రొఫెసర్ పర్యవేక్షణలో జి.మంగుతు అర్థశాస్త్రంలో యాదాద్రి భువనగిరి జిల్లాలోని వ్యవసాయంపై రైతుబంధు పథకం ప్రభావం అనే అంశంపై పరిశోధన చేసినందుకుగాను విశ్వవిద్యాలయం డాక్టర్ బి.శ్రీనివాస్ ఇంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ పీహెచ్డీ డిగ్రీని ప్రధానం చేశారు. మారుమూల తండా ప్రాంతం నుండి పరిశోధన చేసి పిహెచ్డి సంపాదించడం మండలానికి గర్వకారణం అని అన్నారు.

## వేసవి తాపానికి వర్షంతో ఉపశమనం

మునగాల ప్రభాతవార్త:

వేసవి తాపానికి వర్షంతో మండల ప్రజలు ఉపశమనం పొందారు. వివరాలలోకి వెళ్తే తెలంగాణ రాష్ట్రంలోనే మునగాల మండలం అధిక ఉష్ణోగ్రతలు నమోదయింది. దీంతో ఒక్కసారిగా ప్రజలు అల్లాడిపోయారు. రోహిణి కార్తె రాకముందే రోజుల్లోనే వేసవి ఉష్ణోగ్రత ఉక్క పోత అధికంగా ఉండడంతో ప్రజలు, పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గత రెండు రోజులుగా వర్షాలు కురవడంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడిపోయింది. దీంతో ప్రజలు ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు. నిన్నటి వరకు అధిక ఉష్ణోగ్రత రావడంతో వృద్ధులు, చిన్న పిల్లలు ఇబ్బంది తొలగిపోతుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. వాతావరణం మార్పులు కారణంగా వ్యవసాయానికి ముందస్తుగా వాతావరణం అనుకూలత జరుగుతుందని రైతుల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## 10 క్వింటాల పీడీఎస్ బియ్యం పట్టివేత

వలిగొండ ప్రభాతవార్త:



మండలంలోని రెడ్లరేపాక జంక్షన్‌లో వలిగొండ ఎస్ఐ డి.మహేందర్ లాల్ నేతృత్వంలో సమ సిబ్బందితో కలిసి విశ్వాసనీయ సమాచారం మేర వెహికల్ చెకింగ్‌లో భాగంగా అక్రమంగా తరలిస్తున్న 10 క్వింటాల్ల బియ్యాన్ని తరలిస్తున్న టీఎస్ 30 టీ 6798 వాహనన్ని పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించి వాహన డ్రైవర్ యజమాని గూగులోతు కుమార్‌పై సెక్షన్ 174/2024 యు/ఎస్ 420 ఐపీసీ సెక్షన్ 7 క్రింద కేసు నమోదు చేయడం జరిగినట్లు ఎస్ఐ శనివారం తెలిపారు.

## రాజాపేటలో శ్రీ వాసవి మాత జయంతి ఉత్సవాలు



**రాజాపేట ప్రభాతవార్త:** రాజాపేట మండల కేంద్రంలో శనివారం ఆర్యవైశ్యుల కులదేవత శ్రీ వాసవి మాత అమ్మవారి జయంతి ఉత్సవాలను సాంప్రదాయబద్ధంగా, అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా చేపట్టారు. శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో అమ్మవారి చిత్రపటం ముందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సామూహికంగా కుంకుమార్చన, నామార్చనలు దీపారాధన, మంగళహారతి ప్రత్యేక భక్తి పాటలు నిర్వహించారు. మహిళలు వెంట తెచ్చిన ప్రసాదాలను నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పూజా కార్యక్రమాలను నిర్వహించగా స్థానిక ఆర్యవైశ్య మహిళలు పూజల్లో పాల్గొన్నారు. తీర్థ ప్రసాద వితరణ జరిగింది. ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని ఈ సందర్భంగా మొక్కుకున్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక చేయూత

వలిగొండ ప్రభాతవార్త:

మండలంలోని నాతాళ్లగూడెంలో ఇటీవల మృతి చెందిన ఉద్దగిరి నర్సింహ, కోరబోయిన కృష్ణ, కుటుంబాలకు రూ.5వేల చొప్పున అదేగ్రామానికి చెందిన నిమ్మల ఎల్లయ్య జ్ఞాపకార్థం నిమ్మల శోభన్ బాబు శనివారం కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నిమ్మల నరేష్ గౌడ్, మన్సు ముత్యాలు, నర్సింహ, బెజిగం రాజు, ఉద్దగిరి, సైదులు, సంజీవ, రాజేశ్వర్, గటు శ్రీను, పోచపల్లి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.






## ఈ నెల 20 నుండి ఎస్జీ కళాశాల ఆన్లైన్ దోస్త్ ద్వారా దరఖాస్తులు

నల్లగొండ అర్బన్, మే 18, ప్రభాతవార్త: నాగార్జున ప్రభుత్వ కళాశాల (స్వ) నల్లగొండలో డిగ్రీ మొదటి సంవత్సరం ఆన్లైన్ దోస్త్ రిజిస్ట్రేషన్ ఈ నెల 20వ తేదీ నుండి 30 వరకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ సముద్రాల ఉపేందర్ తెలిపారు. ఇంటర్ పూర్తి చేసుకున్నటువంటి విద్యార్థినీ, విద్యార్థులు నాగార్జున ప్రభుత్వ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం అడ్మిషన్ కోసమై ఆన్లైన్ ద్వారా దోస్త్ వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని, కళాశాలలో మొత్తం 1560 సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్లో 240 సీట్లు, బీకాంలో 420 సీట్లు, బిబిఎలో 60 సీట్లు, బీఎస్సీ, బ్యాచిలర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్లో 60 సీట్లు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సంవత్సరం కొత్తగా బీకాం ఫైనాన్స్ కోర్స్, బిఏ ( ఈ హెచ్పి) స్పెషల్ కోర్స్ అందుబాటులో ఉన్నాయని, ఫస్ట్ ఫేస్ రిజిస్ట్రేషన్ దోస్త్ వెబ్సైట్స్ హెచ్టిటిపిఎస్://దోస్త్.సిజిజి. గౌవ్.ఇన్ ద్వారా ఈ నెల 6 తేదీఖు నుంచి 29వ తారీకు లోగా నమోదు చేసుకొని విద్యార్థులు ఈ నెల 20వ తారీకు నుంచి 30వ తారీకు వరకు దోస్త్ ఆన్లైన్ ద్వారా వెబ్ ఆప్షన్స్ నమోదు చేసుకోవచ్చు అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్, విద్యార్థులు డిగ్రీ అడ్మిషన్ నమోదు ప్రక్రియ మరియు ఇతర వివరాలకుకళాశాల దోస్త్ కోఆర్డినేటర్ వెంపటి శ్రీనివాసులు ( 9440838371), కళాశాల హెల్ప్ లైన్ సెంటర్ (ఎచ్ఎలిసి) టెక్నికల్ కోఆర్డినేటర్ రావిరాల, రాజశేఖర్ (9985824737) ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు తెలుసుకోవచ్చని తెలిపారు.

# దేవాలయ భూమిని పరిరక్షించాలని తహసీల్దార్‌కు వినతి

చండూరు,18మే,ప్రభాతవార్త: కబ్జాకు గురవుతున్న దేవాలయ భూమిని ఆక్రమణదారులనుండి కాపాడాలని ఎంపిటిసి పెందోట వెంకటమ్మ వెంకటయ్య ఆధ్వర్యంలో గ్రామస్తులు శనివారం తహసీల్దార్‌కు మండల పరిషత్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.మండల పరిధిలోని చామలపల్లి గ్రామంలో గల పురాతన శివాలయానికి చెందిన గ్రామ పంచాయతీ రికార్డుల్లో అసెస్మెంట్ నెంబర్ 457 కాబడిన 3166 గజాల స్థలం, సర్వే నెంబర్ 249లో గల 33 ఫీట్ల నక్ష బాటను గ్రామానికి చెందిన రామేశ్వర్‌రావు అనే వ్యక్తి ఆక్రమించు కోవడానికి ప్రయత్నిస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రశ్నించిన వారిపై దాడులు చేస్తూ అక్రమ కేసులు పుడుతున్నారని, హరితహారంలో ఆ స్థలంలో నాటిన చెట్లను సైతం తొలగించి అక్రమ కట్టడానికి ప్రయత్ని స్తున్నట్లు తెలిపారు. ఈ విషయంపై అధికారులు సమగ్ర విచారణ జరిపి ఆక్రమణదారునిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ



కార్య క్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు, గ్రామ సీతారామ చంద్రస్వామి దేవాలయ వైస్ చైర్మన్ గుండెల శ్రవణ్, కాటం దేవేందర్, పగిల్ల అంజయ్య,కాటం అశోక్, యాదయ్య, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాకు గురవుతున్న దేవాలయ భూమిని పరిరక్షించాలి

...ఎంపిటిసి

చండూరు రూరల్,18మే,ప్రభాతవార్త:



కబ్జాకు గురవుతున్న దేవాలయ భూమిని ఆక్రమణదారులనుండి కాపాడాలని ఎంపిటిసి పెందోట వెంకటమ్మ వెంకటయ్య అధికారులను డిమాండ్ చేశారు. మండల పరిధిలోని చామలపల్లి గ్రామంలో గల పురాతన శివాలయానికి చెందిన సుమారు 30 గుంటల భూమిని కొందరు ఆక్రమించు కోవడానికి ప్రయత్నిస్తుండగా, గ్రామస్తులతో కలిసి అడ్డుకున్నట్లు ఆయన తెలిపారు.గతంలో కూడా భూమిని ఆక్రమించడానికి ప్రయత్నిస్తే గ్రామస్తులు అడ్డుకున్నప్పటికీ ఇప్పుడు మళ్లీ ప్రయత్నించడం పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి దేవాలయ భూమిని పరిరక్షించాలని బిజెపి మండల అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు ,గ్రామ సీతారామచంద్ర స్వామి దేవాలయం వైస్ చైర్మన్ గుండెల శ్రవణ్ , కాటం దేవేందర్,పగిల్ల అంజయ్య,గ్రామస్తులు కోరుతున్నారు.

## ఘనంగా మాదగాని శ్రీనివాస్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు

నల్లగొండ అర్బన్, మే 18, ప్రభాతవార్త:



బీజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాదగాని శ్రీనివాస్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు శనివారం పట్టణంలోని వీటి కాలనీలోని తన నివాసంలో పార్టీ శ్రేణులు కార్యకర్తలు అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. పలువురు బీజేపి నాయకులు శ్రీనివాస్ గౌడ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీజెపి నాయకులు మాట్లాడుతూ మాదగాని శ్రీనివాస్ గౌడ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని కోరారు. రానున్న కాలంలో పార్టీలో, ప్రజా ప్రతినిధిగా ప్రజలకు సేవనందించాలని కోరారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజెపి కౌన్సిలర్లు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బూరుగడ్డ దేవాలయానికి సీలింగ్ ఫ్యాన్ అందజేత

హుజూర్‌నగర్‌రూరల్ మే 18 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి దేవాలయానికి గోపాలపురం గ్రామానికి చెందిన పొదిల వెంకటేశ్వర్లు ఆదిలక్ష్మి దంపతులు సీలింగ్ ఫ్యాన్‌ను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయం అభివృద్ధికి సహకరిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు, ముడుంబై మనోహరాచార్యులు, యరగాని కిరణ్, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



## రైతులను పట్టించుకోని ప్రభుత్వ యంత్రాంగం: సీపీఐ

రాజాపేట ప్రభాతవార్త: రాజాపేట మండలంలోని అన్ని సిసిఐ కేంద్రాలలో వడ్లు పోసి 2 నెలల కావస్తున్నా ఇంత వరకు లారీలు రాక కల్లాలలో ధాన్యం 2 సార్లు అకాల వర్షాలతో తడిసి రైతులు నష్టపోయారని సిపిఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రాజాపేటలో విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం కేవలం ఒక గోనెసంచి మాత్రమే సప్లయ్ చేస్తున్నారు.. కంటా 2 కిలోలు అధికంగా పెట్టి రైతులను మోసం చేస్తున్నారు. సిసిఐ కేంద్రాల వద్ద ఉండే వారిదే ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. లారికి అదనంగా డబ్బులు ఇస్తేనే లారీలు వాస్తవి లేకుంటే రావు అని చెప్తున్నారు. దిక్కుతోచక రైతులు అధిక భారానికి ఒర్చుకొని కష్టపడి పండించిన పంటను అమ్ముకోవలంటే ఇన్ని తిప్పలు పడుతున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రైతుల నుంచి ధాన్యం వెంటనే కొనుగోలు చెయ్యాలని చిగుళ్ల లింగం డిమాండ్ చేశారు.

## పాముకుంట కేంద్రాన్ని సందర్శించిన మెండు భగవాన్ రెడ్డి

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలంలోని పాముకుంట గ్రామంలోని రాజాపేట మండల భారతీయ జనతా కిసాన్ మోర్చా అధ్యక్షులు మెండు భగవాన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇటీవల కురిసిన అకాల వర్షానికి తడిసిన ధాన్యాపు బస్తాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా అధ్యక్షుడు మెండు భగవాన్ రెడ్డి మాట్లాడుతూ.. వెంటనే ప్రభుత్వం అన్నదాతల పట్ల మొద్దు నిద్ర విడనాడి లారీల ద్వారా రైస్ మిల్లులకు తరలించాలన్నారు. తరలించిన ధాన్యానికి ఎలాంటి కటింగ్ లేకుండా వెంటనే రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎన్నికల్లో ఓట్ల మీద ఉన్న సోయి రైతన్నలు పండించిన ధాన్యం కొనుగోలు మీద లేదన్నారు. ఇప్పటికయినా ప్రభుత్వం వెంటనే స్పందించి ధాన్యాపు కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీవైఎం జిల్లా నాయకులు బూరుగు శేఖర్ రెడ్డి, సట్టు వేణు, పాముకుంట గ్రామ శాఖ అధ్యక్షుడు రంగ నరేష్ గౌడ్, ఓబీసీ మోర్చా మండల నాయకుడు కాకల్ల నవీన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల సందర్శన

చండూరు,18మే,ప్రభాతవార్త:



చండూరు మండలంలోని అంగన్వాడీ కేంద్రాలను మహిళా శిశు సంక్షేమ అధికారిణి సుక్కుబాయి, మునుగోడు సిడిపివో కవిత,జిల్లా కోఆర్డినేటర్ సతీష్, సూపర్వైజర్ సుజాతలు శనివారం సందర్శించారు.అదేవిదంగా ఉడుతల పల్లి గ్రామంలో జరిగే ఎన్‌హెచ్‌డి కార్యక్రమాన్ని సందర్శించారు. అనంతరం చండూరు మున్సిపాలిటీ పరిధిలోని 1,2,6 అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి పిల్లల పౌష్టికాహారం, వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.పిల్లలకు ఇచ్చే ఆహార పదార్థాలను వారు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉడతలపల్లి అంగన్వాడీ టీచర్ శారద, ఆయాలు, మునిపాచ సంధ్య,తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేటలో నారీశక్తి సామూహిక పారాయణం

రాజాపేట ప్రభాతవార్త: రాజాపేట మండలం కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శనివారం రాత్రి నారిశక్తి మహిళా సంఘం సామూహిక పారాయణం చేపట్టారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. విష్ణు సహస్రనామార్చనలు, హనుమాన్ చాలీసా, గోవింద నామాలు, శ్రీ లలిత సహస్రనామార్చనలు పలు అర్చన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాల్ల పద్మ, రాపాక వైష్ణవి, రాపాక భాగ్యలక్ష్మి, పెంట రజిత భాయి, బచ్చలి అనిత, అమృత, చామకూర అరుణ, బి.హిమ వర్షా, చిన్నం జయశ్రీ, మల్లీశ్వరి, హిమవర్ష, వమో, ఉప్పల స్వప్న తదితరులు ఉన్నారు. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లకు మంగళహారతి నైవేద్య సమర్పణ చేశారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగింది. గ్రామ, ప్రజల క్షేమం కోసం ప్రతి శనివారం పారాయణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నారిశక్తి మహిళలు చెప్పారు.

## పరిశ్రమ యాజమాన్యాలు కార్మికుల శ్రమను దోచుకుంటే సహించం

చింతలపాలెం మే 18 (ప్రభాతవార్త)

పరిశ్రమ యాజమాన్యాలు కార్మికుల శ్రమను దోచుకుంటే సహించమని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను అన్నారు. శనివారం మండల పరిధిలోని దొండపాడు గ్రామంలో సిఐటియు ఆధ్వర్యంలో జువారి సిమెంట్ క్లస్టర్ పరిశ్రమ వర్కర్స్ యూనియన్ సమావేశం అధ్యక్షులు శౌరి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిమెంట్ పరిశ్రమ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. అనంతరం సిమెంట్ క్లస్టర్ పరిశ్రమ వర్కర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ వట్టెపు సైదులు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను కాలరాస్తూ పెట్టుబడిదారులకు అనుగుణంగా చట్టాలను తీసుకు వచ్చిందనా న్నారు. షెడ్యూల్ పరిశ్రమ కార్మికులకు ఉద్యోగ భద్రత, పిఎఫ్, ఈఎస్ఐ, బోనస్ లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న లేబర్ అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. నియోజకవర్గంలోని సిమెంట్ పరిశ్రమలలో వేలాది మంది కార్మికులు రాజస్థాన్, పంజాబ్, గుజరాత్ వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన కార్మికులను తక్కువ వేతనాలతో వెట్టివాకిరి చేయించు




కుంటున్నారని విమర్శించారు. జిల్లాలో పరిశ్రమలలో పని చేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత, కనీస వేతనంరూ.26వేలు ఇవ్వాలని సిఐటియు రానున్న కాలంలో జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తా మన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పి.హుస్సేన్, జయరాజు, బోజప్ప, రవి, శ్రీను, వెంకయ్య, నాగయ్య వీరబాబు, రాంబాబు, భాగ్యరాజు, రవి, సాంబ, నాగరాజు, శ్రీను, రవి, వెంకయ్య, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి మాత జన్మదిన వేడుకలు





హాలియా, ప్రభాతవార్త, మే 18:

హాలియా గ్రేటర్ వాసవి క్లబ్, వనిత క్లబ్ అధ్వర్యంలో వాసవి మాత జన్మదిన వేడుకలను శనివారం హాలియా మున్సిపాలిటీలో ఘనంగా నిర్వ హించారు. ఈసందర్భంగా వాసవి మాతకు ప్రత్యేక పూజలు, కుంకుమా అర్చన తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం సుమారు 600 మందికి పులిహోర, పాయసం, తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ కొండూరు శోభన్‌బాబు, ఆర్యవైశ్య మండల అధ్యక్షులు వీరమళ్ల కృష్ణయ్య, నల్లగొండ జిల్లా ఆర్యవైశ్య ఉపాధ్యాక్షులు లింగయ్య, పాంపాటి శ్రీనివాస్, కొండూరు గణేష్, వాసవి క్లబ్ జోన్ చైర్మన్ సతీష్, గ్రేటర్ క్లబ్ అధ్యక్షులు గందె మహేష్, కార్యదర్శి నేలంటి శ్రీధర్, కోశాధికారి గట్టు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాక్షులు కేశ చంద్రశేఖర్, వనిత క్లబ్ అధ్యక్షురాలు కుక్కడపు ఝాన్సీలక్ష్మి, గార్లపాటి శోభ, నీల, ఉష, హాలియా టౌన్ కాంగ్రెస్ అధయక్షులు వెంపటి శ్రీనివాస్, ఊరే వేణు, పెనుగొండ సుబ్బారావు, మంచికంటి గిరి, హాలియా పట్టణ అధ్యక్షులు కొత్తమాస్ శ్రీనివాస్, సముద్రాల శ్రీనివాస్, బచ్చు వెంకన్న, గుండా లవయ్య, గార్లపాటి మహేష్, వీరమళ్ల అరవింద్, కరెంటు మధు, కొండూరు వెంకటేశ్వర్లు, సంతోష్, బచ్చు విశ్వనాథ్, ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్, వనిత క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో గొర్రెలను పెంపకందారులు జాగ్రత్తగా సంరక్షించుకోవాలి

చింతలపాలెం మే 18 (ప్రభాతవార్త)

వర్షాకాలంలో గొర్రెలను పెంపకందారులు గొర్రెలను జాగ్రత్తగా సంరక్షించుకోవాలని జిల్లా పశువైద్య, పశు సంవర్ధకశాఖ సూర్యాపేట సహాయ సంచాలకులు డా.పి.పెంటయ్య అన్నారు. శనివారం మండలపరిధిలోని యర్రకుంటతండాకు చెందిన వాంకుడోతు బాలాజీ, బోడ్క, యలమందకు చెందిన 200 గొర్రెలు, మేకలు మేతకు వెళ్లి అక్కడ అస్వస్థతకు గురై 5 మేకలు చనిపోయాయి. దీంతో యజమానులు దొండపాడుకు చెందిన పశు వైద్యులు డాక్టర్ మధుని సంప్రదించగా వెంటనే స్పందించి గొర్రెలకు, మేకలకు వైద్య చికిత్సలు అందించారని తెలిపారు. అనారోగ్యం పాలైన గొర్రెలను, మేకలను డా.పెంటయ్య పరీక్షించారు.




అనంతరం ఆయన మాట్లాడుతూ నిల్వ ఉన్న వర్షపు నీటిని జీవాలకు తాపించవద్దని, బీడు భూముల్లో జొన్న జాతికి చెందిన పిలకలు మేపవద్దని రైతులకు సూచించారు. అలాగే నిల్వ ఉన్న వర్షపు నీటి నిల్వలు సేకరించి వీబిఆర్ఐ హైదరాబాద్‌కు పంపించడం జరిగిందన్నారు.

## క్రీడలతో మానసిక ప్రశాంతత

నార్కట్‌పల్లి, మే 18 (ప్రభాతవార్త)



క్రీడలతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని బింగి మహేశ్ అన్నారు. శనివారం మండలంలోని తొండల్‌వాయి గ్రామంలోని యువతకు ఆయన క్రికెట్ కిట్లను పంపిణీ చేసి మాట్లాడారు. యువతలో స్నేహభావం, ఐక్యత పెరగానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని ఆయన అన్నారు. కార్యక్రమంలో మాజి సర్పంచ్ కుశల్ రెడ్డి, బెల్లి స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

## రాజు అంతిమయాత్రలో పాల్గొన్న మాజి ఎమ్మెల్యే చిరుమర్తి

నార్కట్‌పల్లి, మే 18 (ప్రభాతవార్త)

6వ వార్డు మాజి వార్డు సభ్యులు బిజెపి యువ నాయకులు శేపూరి రాజు అకాల మరణం చెందగా ఆయన మృతి పట్ల సంతాపం తెలిపారు మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య. శనివారం రాజు అంతిమయాత్రలో పాల్గొని వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పార్టీలకతీతంగా రాజు అంతిమయాత్రలో నాయకులు పాల్గొని అతని మృతి పట్ల సంతాపాన్ని వ్యక్తం చేశారు.



## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నేరేడుచర్లటౌన్ మే 18 (ప్రభాతవార్త)

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని జాన్‌పహాడ్ రోడ్డులో రోడ్డు వెడల్పు కార్యక్రమంలో భాగంగా ఈనెల 19న విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్‌కో ఏఈ పందిరి శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నేరేడుచర్లటౌన్ 1 ఫీడర్ పరిధిలో విద్యుత్ స్థంభాలను మార్పు పనులు చేపడుతున్నందున ఉదయం 8 గం.లనుండి 12 గం.ల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు వినియోగదారులు సహకరించాలని కోరారు.

## యువనేత రాజు మృతి పార్టీకి తీరని లోటు

### అంతిమ యాత్రలో పాల్గొన్న బూర, జిల్లా నాయకులు

నార్కట్‌పల్లి, మే 18 (ప్రభాతవార్త)



బిజెపి దళిత మోర్చా జిల్లా కార్యదర్శి శేపూరి రాజు మరణం పార్టీకి తీరని లోటని బిజెపి భువనగిరి పార్లమెంటు అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం రాజు పాము కాటుకు గురై అకాల మరణం చెందడం పట్ల ఆయన తీవ్రదిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. రాజు మృతదేహానికి ఆయన జిల్లా అధ్యక్షులు నాగ వర్షిత్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ నకిరేకంటి మొగులయ్యలతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. వారి కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ధైర్యాన్ని కల్పించారు. నివాళులు అర్పించిన వారిలో రాష్ట్ర, జిల్లా నాయకులు కొప్పుల భాష, పోతెపాక లింగస్వామి, మండల వెంకన్న, పజ్జూరి వెంకట్ రెడ్డి, వైల నరసింహ, గోలి ప్రభాకర్, మండల పార్టీ అధ్యక్షుడు కొరివి శంకర్, పొట్లపల్లి నరసింహ, కూరెళ్ళ శ్రీను, మునుకుంట్ల గణేష్, మల్లెబోయిన రమేశ్, నడింపల్లి శ్రవణ్, సీనియర్ జిటిజెన్ సెల్ అధ్యక్షుడు పాల్వాయి భాస్కర్‌రావు, తరాల శ్రీనివాస్, మేడబోయిన శ్రీనివాస్, వడ్డెగోని రాములింగం, పాలకూరి రమేష్, ఉండ్రాతి నవీన్, అంజి, పనస ఉపేందర్, చిరుమర్తి వెంకన్న, అక్కెనపల్లి సత్తయ్య తదితర నాయకులు, కార్యకర్తలు, ఇతర పార్టీలకు చెందిన నాయకులు ఉన్నారు. రాజు అంతిమ యాత్రలో పట్టణ ప్రజలు భారీగా పాల్గొని ఆయనకు అంతిమ వీడ్కోలు పలికారు.

## ఘనంగా వాసవీ మాత జయంత్యుత్సవాలు

నార్కట్‌పల్లి, మే 18 (ప్రభాతవార్త)



ఆర్యవైశ్యుల కులదేవత శ్రీశ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంత్యుత్స వాలను మండల ఆర్యవైశ్యులు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని అమ్మలకోవెల దేవాలయంలో, యల్లారెడ్డిగూడెం, చెర్వుగట్టులలో ఉన్న ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రంలలో అమ్మవారి సన్నిధిలో ఆర్యవైశ్యులు ముఖ్యంగా మహిళలే అత్యధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి అభిషేకములు, ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి చరిత్రను పఠించారు. వాసవీ మాత కేవలం ఆర్యవైశ్యుల కులదైవమే కాదు, సాత్వికతకు, ప్రేమ త్యాగాలకు ప్రతీకైన సాత్విక దైవమని, ఆమె ప్రతి ఒక్కరిలో త్యాగశీలత, సేవా గుణాలను పెంపొందిస్తారని భక్తులు అన్నారు. కార్యక్రమాలలో నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

## పుత్రుని జ్ఞాపకార్థం గ్రామస్థులకు మజ్జిగ పంపిణీ

**నార్కట్‌పల్లి, మే 18 ప్రభాతవార్త** తమ పుత్రుడు తమకు దూరమై తిరిగిరాని లోకాలకు వెళ్ళి దుఃఖాన్ని మిగిల్చిన కొడుకుని తలచకుంటూ బాధలో ఉన్నప్పటికీ అతను దూరమైన రోజున పదిమందికి ఏదో ఒక తీరుగా మంచి చేసి వారి ఆనందంలో తమ పుత్రుణ్ణి వెతుక్కునే ప్రయత్నం చేశారు కుటుంబ సభ్యులు. పట్టణ కేంద్రానికి చెందిన పసునూరి చంద్రశేఖర్ పద్మల చిన్నకుమారుడు కొన్ని సంవత్సరాలక్రితం ప్రమాదవశాత్తు మృతి చెందాడు. అతని జ్ఞాపకార్థం శనివారం మండల కేంద్రంలో మజ్జిగ పంపిణీ చేపట్టారు కుటుంబ సభ్యులు. గ్రామస్తులకు మజ్జిగను పంపిణీ చేశారు. వేసవి తాపానికి మజ్జిగను అందజేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తల్లిదండ్రులతో పాటు సోదరుడు అవినాష్ పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డి పాలన చూసి బిత్తరపోతున్న బిఆర్‌ఎస్: అలుగుబెల్లి



**కేతేపల్లి, మే 18, (ప్రభాతవార్త):** ఇచ్చిన హామీలను నిలబెట్టుకొనుటలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో పథకాలను ముందుకు తీసుకుపోతున్న తరుణంలో బిఆర్‌ఎస్ బిత్తరపోతుందని రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి అన్నారు. గత ప్రభుత్వంలో తడిసిన ధాన్యాన్ని రంగు మారింది అని కొనే దిక్కులేని పరిస్థితి, అకాల వర్షాలతో పంట నష్టం జరిగితే పైసా సాయం చేయలేదు. పంటల భీమా పథకం అందలేదు. వరికుప్పలపై రైతులు గుండెలు పగిలి చచ్చిన పట్టించుకున్న నాథుడే లేడు, ఖమ్మంలో మిర్చికి ధర అడిగినందుకు గిరిజన రైతులకు బేడీలు వేసినారు. వరంగల్‌లో పత్తిరైతులు ఆత్మహత్య ఘోష విన్నదిలేదు, లక్ష రూపాయల రుణమాఫీ చేసింది లేదు, రైతులకు సంబందించిన అన్ని సబ్సిడీలు బంద్ చేసినారు. వరి వేస్తే ఉరి అని రైతులను బెదిరిస్తే అన్యాయాన్ని అడిగినోడు లేడు, ఇన్ని తప్పులు చేసి రైతుల పాలిట శాపంగా మారిన బిఆర్‌ఎస్ పార్టీని ప్రజలు తిరస్కరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల పాలనలో రైతు భరోసాకు రూ. 7500కోట్లు వేసినారు. ఆగస్టు 15లోపు రైతుల రెండు లక్షల రుణమాఫీకి కార్యచరణ ప్రకటించింది. వచ్చే పంట నుండి క్వింటాల్‌కు రూ. 500 బోనస్ ఇవ్వడానికి నిర్ణయం తీసుకుంది. ప్రతి పంటకు మద్దతు ధర ఇవ్వడానికి సిద్ధమైన ప్రజా ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత బిఆర్‌ఎస్ పార్టీకి లేదు అని పత్రికా సమావేశంలో తెలియజేసినారు.



## కాంగ్రెస్ లీగల్ సెల్ నాయకుల పరామర్శ

**చిట్యాల, మే 18, (ప్రభాతవార్త):**



నల్లగొండ బార్ అసోసియేషన్ చెందిన చిట్యాల వాసి సేపూరి మధుసూదన్ ఇటీవల నల్లగొండలో కోర్టు విధులు పూర్తి చేసుకొని చిట్యాల వస్తుండగా మోటార్ సైకిల్ ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి పొందుతున్నాడు. శనివారం కాంగ్రెస్ లీడర్స్ స్టేట్ కన్వీనర్ పొన్నం రవీందర్, ఆలేరు నరసింహ, మోహన్ గౌడ్ పరామర్శించారు.

# కోతుల సంచారంతో ఇబ్బందులెదుర్కొంటున్న ప్రజలు

### కోతుల దాడితో గాయపడ్తున్న స్థానికులు

### కోతుల బెడదను నివారించాలంటున్న గ్రామస్తులు

**రామన్నపేట, మే18 ప్రభాతవార్త** మండలంలోని పలు గ్రామాల్లో కోతుల సంచారంతో ప్రజలు హడలెత్తిపోతున్నారు. స్థానిక ప్రజలు నిత్యావసర సరుకుల దుఖానాల నుండి తెచుకుందామని వెళ్ళినా ఇంటిదాక ఆ సరుకులు చేరుకోకముందే కోతుల పాలవుతున్నాయి. ముఖ్యంగా మహిళలు, చిన్నపిల్లలు, వృద్ధులు చేతుల్లో ఎలాంటి తినుబండారాలు కనిపించినా వారిపై దాడి చేసి లాక్కోవడం ఇక్కడ పరిపాటిగా మారింది. కాగా ఇక్కడి చిల్లర వ్యాపారులు, పండ్ల వ్యాపారులు కిరాణ షాపుల యాజమానులు తమ వ్యాపారాలను కొనసాగించుకోవడం కోసం కోతుల బారినుండి రక్షించుకోవడానికి వారు పడుతున్న యాతన నరకప్రాయంగా మారుతుంది. మండలంలో ప్రతీ వ్యాపారుస్తులు తమ షాపుల ఎదుట ఇనుప కంచెలను ఏర్పాటు చేసుకోవల్సిన పరిస్థితి దాపురించిందని, అయినా ఎటుచూసినా కోతుల సంచారంతో బిక్కుబిక్కుమంటూ వ్యాపారం చేసుకుంటున్నామని పలువురు వ్యాపారుస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల మండలంలోని బోగారం గ్రామానికి చెందిన గంట్ల వజ్రమ్మ, వంగ





నరసమ్మ,మేడి సౌజన్యలతో పాటు కొమ్మాయిగూడెంలో, మండల కేంద్రంలో పలువురు మహిళలు, చిన్నారులు, వృద్ధులు కోతుల దాడిలో గాయాలపాలయ్యారు. ఇదే కాకుండా ఇతర ప్రాంతోల్లో పట్టుకున్న కోతులను రాత్రి వేళల్లో మండల కేంద్రంలో వందల సంఖ్యలో కోతులను వదిలిపెడ్తున్నారని చూసిన వారు గొగ్గోలు పెడ్తున్నారు. ఈ విషయంపై మండల అధికారులకు, గ్రామపంచాయితీ అధికారులకు స్థానికులు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాదికారులు స్పందించి కోతుల బెడదనుండి ప్రజలను రక్షించాలని పలువురు స్థానికులు కోరుతున్నారు.

## రహదారిపై సమీక్ష చేసిన మంత్రికి కృతజ్ఞతలు

**చిట్యాల, మే 18, (ప్రభాతవార్త):** జాతీయ రహదారిపై 65పై అధికారులతో సమీక్ష చేపట్టిన తెలంగాణ రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి చిట్యాల సిపిఎం పార్టీ నాయకుడు నారబోయిన శ్రీనివాస్ ఒక ప్రకటన ద్వారా కృతజ్ఞతలు తెలిపారు. చిట్యాల మున్సిపాలిటీలో వెళ్తున్న జాతీయ రహదారిపై ఆర్టీసి బస్టాండ్ దగ్గర కనకదుర్గ దేవాలయం, రైల్వే స్టేషన్ క్రాస్‌రోడ్ వద్ద అనేక ప్రమాదాలు జరిగి అనేక మంది మృతి చెందారని ఎందరో అభాగ్యులు క్షతగాత్రులు అయ్యారని తెలిపారు. చిట్యాల పట్టణంలో కనకదుర్గ సెంటర్‌తో పాటు హైస్కూల్ వనిపాకల రోడ్డు, రైల్వేస్టేషన్ క్రాస్‌రోడ్, ఎస్‌బిఐ దగ్గర అండర్ పాసింగ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## బ్యాంకు సేవలను ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలి

### మేనేజరు రవీందర్‌కుమార్


**రామన్నపేట, మే18 ప్రభాతవార్త** మండల కేంద్రంలోని సహకార బ్యాంకు సేవలను ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని బ్యాంకు మేనేజరు ఉప్పల రవీందర్‌కుమార్ సూచించారు. మండలంలోని జనంపల్లి గ్రామపంచాయితీ ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. బ్యాంకు ద్వారా పది నిమిషాల్లోనే నూతన ఖాతాలను తీసుకోవడంతో పాటు ఎటువంటి డిపాజిట్ లేకుండా లాకర్ సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. ఒక గ్రామ్ బంగారానికి 50వేల రూపాయల రుణం ఇవ్వనున్నట్లు బంగారం తాకట్టు ద్వారా విలువను బట్టి 20లక్షల రూపాయల వరకు రుణసౌకర్యం కల్పించనున్నట్లు, వీటితో పాటు విద్యార్థుల పై చదువులకు భూమి తనఖాతో లోన్లు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. కోళ్ళ



పెంపకం, డైరీ ఫార్మ్, ట్రాక్టర్ల కొనుగోలు, తోటల పెంపకం, హౌసింగ్ లోన్లు ఇవ్వనున్నట్లు, తమ బ్యాంకులో లోన్లు పొందిన రైతులు క్రాప్ లోన్లు రెన్యువల్ చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సాంబయ్య, సంఘ కార్యదర్శి జంగారెడ్డి, సిబంది హనుమంతు, శ్రీనివాస్, సాలయ్య, లింగస్వామి, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## పీఏసీఎస్ డైరెక్టర్ బోయపల్లి స్వామిగౌడ్‌కు పరామర్శ

**చిట్యాలరూరల్, మే 18, (ప్రభాతవార్త)**



చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) వెలిమినేడు డైరెక్టర్ బోయపల్లి స్వామిగౌడ్ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి పలువురు డైరెక్టర్లతో కలిసి శనివారం ఆసుపత్రికి వెళ్లి స్వామిగౌడ్‌ను పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య చికిత్సను అందించాలని వైద్యులను కోరారు. వైద్యుల సలహాలు, సూచనలు పాటిస్తూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10 వేలు నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు. పరామర్శించిన వారిలో వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, గంగాపురం భాస్కర్ గౌడ్, గడ్డం సత్తిరెడ్డి, టేకుల కవితాఅంజిరెడ్డి, పిశాటి భీష్మారెడ్డి, మామిడి శ్రీరాములు, ఏదుళ్ల అజిత్ రెడ్డి, మురాల గోపయ్య, మేడి స్వామి, బొంతల రాజిరెడ్డి తదితరులు ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు నిర్లక్ష్యంపై రైతుల రాస్తారోకో

**రాజాపేట ప్రభాతవార్త:** ధాన్యం కొనుగోలు పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వహిస్తున్నారని ఆరోపిస్తూ శనివారం రాజాపేట మండల కేంద్రంలో మహాత్మా గాంధీ విగ్రహం కూడలి వద్ద రైతులు రాస్తారోకో చేసి తమ నిరసన వ్యక్తం చేసి ఆగ్రహించారు. ఈ సందర్భంగా రైతు దాచేపల్లి శ్రీనివాసు పలువురు రైతులు మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు పట్ల పాలకులు నిర్లక్ష్యం వహించడంతో ఆలస్యం అవుతుందని, తూకం వేసిన ధాన్యం కూడా రైస్ మిల్లులకు తరలించడం లేదని, అకాల వర్షాలతో ధాన్యం తడిసిపోవడంతో పాటు మొలకలు రావడం కొట్టుకుపోవడం జరిగిందన్నారు. ప్రతి ధాన్యం గింజను ఎలాంటి షరతులు లేకుండా రూ.500 బోనస్ అందించాలని, లేనిపక్షంలో ఆందోళన మరింత తీవ్రతరం చేస్తున్నట్లు హెచ్చరించారు.



## విరబూసిన మే నెల పుష్పం

**చింతలపాలెం మే 18 (ప్రభాతవార్త)** చింతలపాలెం మండలకేంద్రంలోని షేక్ గులాం హుస్సేన్ నివాసంలో పెరటిలో ప్రతి ఏటా మే నెలలో ప్రకృతి ప్రియులను అలరించే మే పుష్పం శనివారం వికసించింది. ఏడాదిలో ఒక్కసారే వికసించే ఈ పుష్పం ప్రకృతి ప్రియులను ఆకర్షిస్తుంది. మే నెల రాగానే ఈ పుష్పం కోసం అనేక మంది ప్రకృతిని ఆసా ్వదించే వారు ఆసక్తిగా ఎదురు చూస్తారు. ఫుట్‌బాల్ లిల్లీ లేదా బ్లడ్ లిల్లీ అనే అరుదైన జాతికి చెందిన పువ్వును భారతదేశంలో మే పువ్వుంగా పిలుస్తారు. ఎండలు విపరీతంగా ఉన్నప్పుడు ఏప్రిల్, మే నెలల్లో



పూస్తుంది కనుక దీన్ని మే పుష్పం అని పిలుస్తారు. సంవత్సరానికి ఒకసారి మాత్రమే పూచే ఈ పుష్పాలను 25 సంవత్సరాలుగా పెంచుతున్నట్లు ఆయన తెలిపారు.

# నాటు కోడి భలే రుచి..



- కొనేందుకు ఆసక్తి చూపుతున్న భోజన ప్రియులు
- గ్రామీణ ప్రాంతాలలో ఇండ్లలోనే పెంపకం
- నాటు కోడి కిలో రూ.400 నుంచి రూ.500లు






**హుజూర్‌నగర్‌టౌన్ మే 18 ప్రభాతవార్త :** నాటు కోడి మాంసం రుచిగా ఉండటంతోపాటు ఇందులో పోషకాలు మెండుగా ఉండటంతో నేడు ఎంతో మంది ఇష్టంగా నాటు కోళ్లను కొనుగోలు చేస్తూ ఆ మాంస ం తినేందుకు మాంసం ప్రియులు ఆసక్తి చూపుతున్నారు. నేడు మార్కెట్‌లో మాంసం ప్రియులు చేపలు లేకపోతే నాటుకోడి మాంసమే తినడానికి ఆసక్తి చూపుతు న్నట్లు మార్కెట్‌లో వీటిని అమ్మే వ్యాపారులు చెపుతున్నారు. మార్కెట్‌లో బాయిలర్, ఫారం కోళ్ల మాంస ంకు గిరాకీ ఉన్నా నాటు కోడి తినే ప్రియులు దీని మాం సం కోసం ఆదివారం మారె ్కట్‌లో ఎక్కువగా కొనుగోలు చేస్తున్నట్లు చెపుతున్నారు. వైద్యులు సైతం బాయిలర్ కోళ్లను పెంచడానికి ఇంజక్షన్లు, మందులు వాడుతూ కృత్రిమ పద్దతుల ద్వారా కేవలం రెండు, మూడు నెలల్లోనే అవి 4 నుంచి 5 కేజీల వరకు పెరిగి మార్కెట్‌లో అమ్మకానికి వస్తున్నట్లు చెపుతున్నారు. కొని ్న సంవ త్స రాల క్రితం ప్రతి ఇంటిలో నాటు కోళ్లను పెంచుకొని ఆదివారాలు, సెలవు దినాల్లో లేదా శుభ కార్యాలయాలలో, బంధువులు వచ్చినా వాటిని విందులో భాగం గా చేసుకొని భుజించేవారు. బాయిలర్ కోళ్ల వ్యాపారం పెరగడం, పట్టణీకరణ, వివిధ రకాల పనుల ఒత్తిళ్ల వల్ల రెడీమెడ్‌గా మార్కెట్‌లో దొరికే బాయిలర్ కోడి మా ంసం వినియోగం పెరిగింది. ఇపుడు కేవలం గ్రామీణ ప్రాంతాల్లోనే అక్కడక్కడ ఇళ్లలో వీటిని పెంచుతున్నారు. అలాగే పట్టణ, గ్రామీణ ప్రాంతాలు, తోటలలో పెరటి కోళ్ల పెంపకం పెరిగింది. బ్యాంకుల నుంచి రుణాలు పొంది చాలా మంది నాటుకోళ్లను పెంచుతూ వ్యాపారాన్ని విస్తృతం చేసుకుంటున్నారు. హుజూర్‌నగర్ నియోజవర్గంలో 7 మండలాలు మేళ్లచెరువు, చింతలపాలెం, మఠంపల్లి, హుజూర్‌నగర్, గరిడేపల్లి, నేరేడుచర్ల, పాలకీడులలో అనేక చోట్ల ఇండ్లతోపాటు పెరటి కోళ్ల, నాటు కోళ్ల పెంపకాల ఫామ్‌లు పెరిగాయి. దీంతో నాటుకోళ్ల వినియోగదారులకు మార్కెట్‌లో ఇవి కాస్త విరివిగా లభిస్తున్నాయి. సహజ సిద్ధ వాతావరణంలో ఈ నాటు కోళ్ల పెరగడం, వీటిని పెంచే విషయంలో ఎలాంటి ఇంజెక్షన్లు, మందులు వాడకపోవడంతో ఈ మాంసం తినడం ఆరోగ్యానికి మంచిదని చాలా మంది ఈ మాంసాన్ని ఇష్టపడుతుంటారు. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయదారులు, కూలీలు వీటిని పెంచడం ద్వారా ఆదాయ మార్గాన్ని సృష్టించుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతాలలో పెరుగుతున్న నాటు కోళ ్ల వ్యవసాయ పొలాలలో, పెంటదిబ్బలలో దొరికే పురుగులు, చెదలతోపాటు వడ్లు, నూకలు, మొక్కజొన్న, జొన్న, ఇతర ధాన్యాలు తిని పెరుగుతాయి. వీటికి కావలసిన ఆహారం అవి సహజ సిద్ధంగా పొంది పెరుగుతాయి కాబట్టి వీటి మాంసం మంచి రుచిగా ఉంటుందని చాలా మంది ఈ కోళ్లను తినేందుకు ప్రత్యేక ఆసక్తిని కనబరుస్తున్నారు. ఇటీవల కొంతమంది డాక్టర్లు బాయిలర్, ఫారం కోళ్ల, యాటమాంసం ఎక్కువగా తినకూడదని, ఒకవేళ మాంసం తినాలనుకుంటే నాటు కోడిని తినాలని చెపుతుండటంతో వీటి మాంసం తినేందుకు మాంసం ప్రియులు ఇష్టపడుతున్నట్లు తెలుస్ ్తంది. మార్కెట్‌లో నాటు కోళ్ల వినియోగం పెరగడం వల్ల ఈ నాటుకోడి ధరలు విపరీతంగా పెరిగాయి. గతంలో ఒక కిలో కోడి రూ.100 నుండి రూ.200 లకు దొరకగా ప్రస్తుతం మార్కెట్‌లో నాటు కోడి డిమాండ్‌ను బట్టి రూ.400 నుంచి రూ.500 వరకు పలుకుతుంది. పట్టణాలలో, హోటల్స్‌లో, రెస్టారెంట్లలో మద్యం సిట్టింగ్ ప్రాంతాలలో నాటు కోడి కూర, ఫ్రైలకు ప్రత్యేక డిమాండ్ పెరగడంతో ఈ రేట్లు పెరగడానికి కారణమని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి.

# 22న స్వామివారి తిరు కల్యాణ మహోత్సవం

- ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన పాలక మండలి
- రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలనుండి భారీగా తరలి రానున్న భక్తులు
- ప్రారంభమైన ఉత్సవాలు





**మఠంపల్లి మే 18 ప్రభాతవార్త :** పవిత్ర కృష్ణానది తీరాన కొలువై ఉన్న మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం తిరు కళ్యాణ మహోత్స వాలకు ముస్తాబైంది. పరమ పవిత్రమైన భరతవర్షం, విశ్వశాంతి దాయకమైన ఈ మహాక్షేత్రం, ఈ జగత్ క్షేత్ర రాజమండలి మహాతీర్థములలో మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రం ఒక అనర్గమని, కృష్ణాతీరాన విరాజిల్లుతున్న వాడపల్లి, మట్టపల్లి, కేతవరం, వేదాద్రి, మంగళగిరి వంటి సు ప్రసిద్ధ నృసింహ క్షేత్రాలలో మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి చరిత్రావలోకనములకందని కాలం నుండి నేటి వరకు మహా విఖ్యాతితో నిలిచి ఉన్న మట్టపల్లి మానవ కోటికి సంసేవ్యమై నేటికి ప్రకాశిస్తుంది. స్వామివారి కళ్యాణం సందర్భంగా తెలుగు రారాష్ట్రాల నుండి కాగా తమిళనాడు ప్రాంతాల నుండి భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు వేల సంఖ్యలో తరలివస్తుంటారు. 18.5.2024 శనివారం అర్ధరాత్రి తొళక్కం కార్యక్రమంతో ఉత్స వాలు ప్రారంభమై 22.5.2024 బుధవారం అర్ధరాత్రి స్వామివారి తిరు కళ్యాణ మహోత్స వం, 26.5.24 ఆదివారం స్వామివారి పవళింపుసేవా కార్యక్రమాలతో ఉత్స వాలు ముగియనున్నాయి. ఉత్స వాల సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్య ం కలగకుండా ఆలయ పాలకవర్గం వారు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. శనివారం కళ్యాణ ఉత్స వాల ప్రారంభం అధ్యయనోత్స వాలలో భాగంగా తొళక్కం(ఆరంభ ం) పూజా కార్య క్రమాలు ఆలయ అర్చకులు కృష్ణమాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణాచార్యులు, ఆంజనేయాచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయా ్యయి. స్వామివారి కళ్యాణ నిర్వహణ యాజిఞకులు శ్రీమాన్ బొర్రా వెంకటవాసుదేవాచార్యులు శిష్యబృందం, ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో ఘనంగా జరగనున్నాయి. కళ్యాణానికి ప్రత్యక్ష వా ్యఖ్యాతలుగా బ్రహ్మశ్రీ సోమయాజుల లక్ష్మీనరసింహశాస్త్రి, కొడవగంటి శ్రీనాదశర్మ, మహదేవశర్మ (సంస్కృత సోదరులు) ప్రత్యక్ష వ్యాఖ్యాతలుగా వ్యవహరించనున్నారు. స్వామి వారి కళ్యాణం పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్ మాట్లాడుతూ రాష్ట్ర ంలోని వివిధ ప్రాంతాలనుండి స్వామి వారి కళ్యాణాన్ని తిలకించేందుకువచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ప్రాంగణంలో చలువ పందిళ్లు, క్యూలైన్ల ఏర్పాటు, మంచినీటిసౌకర్య ం, అల్పాహారం, ప్రసాద విక్రయాల వద్ద భక్తులందరికీ ప్రసాదం వితరణ జరిగే విధంగా ఏరా ్పట్లు చేయడం జరిగిందన్నారు.అన్నదాన సత్రాలలో ఉచిత అన్నదాన కార ్యక్రమాలు ..దేవాలయ ప్రాంగణంలో వివిధ కులాలకు చెందిన అన్నదాన సత్రాలలో స్వామివారి కళ్యాణోత్స వాల సందర్భంగా వచ్ే్చ భక్తులకు ప్రతిరోజు ఆయా సత్రాలలో ఉచిత అన్నదాన కార ్య క్రమాలు నిర్వహించనున్నారు. వివిద సిమెంట్ పరిశ్రమలకు చెందిన యాజమాన్యంవారు అల్పాహారం, మజ్జిగ ప్యాకెట్లు, మంచినీటి సౌకర్యంఏర్పాటు చేయనున్నారు. కళ్యాణోత్స వాలకు ఆర్టీసి వారు ప్రత్యేక బస్సుల ఏర్పాటు..ఈనెల 18 నుండి 26 వరకు జరగనున్న కళ్యాణోత్స వాలకు వివిధ ప్రాంతాల నుండి తరలివచ్ే్చ భక్తులకు ఆర్టీసి వారు కోదాడ, మిర్యాలగూడ బస్‌డిపోల నుండి హుజూర్‌నగర్ నుండి ప్రతి అర్ధగంటకు ప్రత్యేక బస్‌లను ఏర్పాటు చేశారు. ఆంధ్రా ప్రాతం దాచేపల్లి నుండి ఆర్టీసి వారు ప్రత్యేక బస్‌లు ఏర్పాటు చేసినట్లు ఆర్టీసివారు తెలిపారు.





## పాఠశాలల విద్యార్థులకు వచ్చే జూన్ 12 వరకు యూనిఫామ్ డ్రెస్సులు సిద్ధం చేయాలి

జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే





**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** పాఠశాలల విద్యార్థులకు వచ్చే జూన్ 12 వరకు యూనిఫామ్ డ్రెస్సు లు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే అధికారులను ఆదేశించారు. యాదగిరిగుట్ట మండలం మల్లాపురం, మండల పరిషత్, జిల్లా పరిషత్ హై స్కూల్‌లలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన త్రాగునీరు ఏర్పాట్లు, టాయిలెట్స్, విద్యుద్దీకరణ, తరగతుల మరమ్మత్తు పనులను శనివారం పరిశీలించారు. జిల్లాలోని అన్ని పాఠశాలలు ప్రారంభం అయ్యేనాటికి మౌళిక వసతులు కల్పించి విద్యార్థులను కొత్త విద్యా సంవత్స రంలోనికి ఆహ్వానించాలని ఆదేశించారు. మల్లాపురంలో విద్యార్థులకు డ్రెస్సు లు కుడుతున్న స్వయం సహాయక మహిళా సంఘం ద్వారా నడుపబడుతున్న మహాలక్ష్మి కుట్టు కేంద్రాన్ని ఆయన సందర్శించి మాట్లాడుతూ... జిల్లాలో 673 ప్రభుత్వ, ఎయిడెడ్, కస్తూరిబా, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలకు 51,848 మంది విద్యార్థులకు స్టిచింగ్ కోసం అన్ని మండల కేంద్రాలకు యూనిఫామ్ క్లాత్ పంపించడం జరిగిందని, 541 స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా యూనిఫామ్ డ్రెస్సు లు కుట్టించి పాఠశాలలు ప్రారంభమయ్యే జూన్ 12 నాడు విద్యార్థులకు అందించేటట్లు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఏం.ఏ.కృష్ణన్, జిల్లా విద్యాశాఖ అధికారి కె.నారాయణ రెడ్డి, జిల్లా పరిషత్ హైస్కూల్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు వైష్ణవి, మండల పరిషత్ హై స్కూల్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు సంధ్య, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

## గ్రూప్-1 ప్రిలిమనరీ పరీక్ష నిర్వహణ ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలి




వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్షించిన టీఎస్పీఎస్ చైర్మన్

**భువనగిరి ప్రభాతవార్త:** గ్రూప్-1 ప్రిలిమనరీ పరీక్ష నిర్వహణకు కావలసిన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమిషన్ చైర్మన్ ఎం.మహేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్లుకు, పోలీసు సూపరింటెండెంట్లకు సూచించారు. శనివారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, పోలీసు సూపరింటెండెంట్లతో వచ్చే జూన్ 9వ తేదీన నిర్వహించబడే గ్రూప్ -1 ప్రిలిమనరీ పరీక్షకు చేపడుతున్న ఏర్పాట్లను సమీక్షిస్తూ.. ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా పరీక్ష నిర్వహణకు అన్ని చర్యలు తీసుకోవాలని, ప్రతి జిల్లాకు పరీక్షల నిర్వహణకు ఒక రీజనల్ కోఆర్డినేటర్‌ను నియమించడం జరిగిందని, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు, రీజనల్ కోఆర్డినేటర్ జాయింట్ కస్టోడియన్‌గా ఉంటారని, వీరికి పోలీసు నోడల్ అధికారి సహకరిస్తారని, ప్రతి సెంటరుకు ఒక డిపార్టుమెంటల్ అధికారిని నియమించాలని, తహసిల్దారు స్థాయి అధికారిని ఫ్లయింగ్ స్క్వాడ్‌గా, ప్రతి వంద మంది అభ్యర్థులకు ఒక ఐడెంటిఫికేషన్ అధికారిని నియమించాలని, ఇన్విజిలేటర్ల నియామకం పూర్తి చేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు ఎవరు కూడా ఎలక్ట్రానిక్ వస్తువులు, గాడ్జెట్స్, సెల్ ఫోన్స్ వెంట తీసుకురాకుండా తనిఖీలు నిర్వహించాలని, పరీక్షా కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేయాలని, పరీక్ష రోజున విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకోవాలని, ఎమర్జెన్సీ మందుల ఏర్పాట్లతో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాలలో నిబంధనల మేరకు బందోబస్తు ఏర్పాట్లు ఉండాలని, పరీక్ష రోజు 144 సెక్షన్ పకడ్బందీగా అమలు చేయాలని, అన్ని జీరాక్సు షాపులు బంద్ చేసి ఉండేలా చర్యలు తీసుకోవాలని, పరీక్ష రోజు చుట్టు ప్రక్కల ప్రాంతాల నుండి వచ్చే అభ్యర్థుల కోసం అదనంగా ప్రత్యేక ఆర్టీసీ బస్సు లు నడపాలని, పరీక్షకు రెండు రోజుల ముందే కేంద్రాలలో పరిశుభ్రంగా పారిశుధ్య చర్యలు పూర్తి చేయాలని, త్రాగునీటి సౌకర్యం కల్పించాలని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ సెక్యూరిటీ ఏర్పాటు పటిష్టంగా ఉండాలని, పరీక్ష మెటీరియల్ స్ట్రాంగ్ రూమ్ నుండి పరీక్షా కేంద్రాలకు, పరీక్ష అనంతరం స్ట్రాంగ్ రూముకు రవాణ ఏర్పాట్లు పక్కాగా నిర్వహించాలని, వాహనాల కండీషన్ పూర్తి సామర్థ్యంతో ఉండేలా చూడాలని, ట్రాఫిక్ పైలట్ ఏర్పాటుతో రవాణా సాఫీగా అయ్యేలా పోలీసు శాఖ పర్యవేక్షించాలని సూచించారు. దివ్యాంగ అభ్యర్థుల కోసం గ్రౌండ్ ఫ్లోర్లోనే పరీక్షా కేంద్రం ఉండేలా ఏర్పాటు చేయాలని, ద్వివ్యాంగులకు నిబంధనల ప్రకారం అర్హులైన స్క్రైబ్‌లను ఏర్పాటు చేయాలని తెలిపారు. విద్యార్థులకు బయోమెట్రిక్ నిర్వహణ ఉంటుందని, సిబ్బందికి బయోమెట్రిక్ తీసుకునే విధనంపై శిక్షణ ఇవ్వాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలో రెండు రోజుల ముందే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని సూచించారు. రీజనల్ కోఆర్డినేటర్లకు, సెంటర్ అబ్జర్వర్లకు, డిపార్టుమెంట్ ఆఫీసర్లకు, పోలీస్ నోడల్ అధికారులకు ఈనెల 22వ తేదీన హైదరాబాదులో కూకట్ పల్లి జెఎన్‌టియు కాంప్లెక్స్‌లోని యుజిసి ఆడిటోరియంలో బయోమెట్రిక్ విధానంపై శిక్షణ అందిస్తామని తెలిపారు. జూన్ 9వ తేదీన ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు పరీక్ష నిర్వహించబడుతుందని, పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులను బయోమెట్రిక్ హాజరు దృష్ట్యా ఉదయం 9:00 గంటల నుండే కేంద్రాలలోనికి అనుమతించడం జరుగుతుందని, 10 గంటలకు గేట్లు మూసివేయాలని, ఒక నిమిషం ఆలస్యమైనా అనుమతించడం కుదరదని ఈ సందర్భంగా తెలియజేస్తూ అభ్యర్థులు తమ వెంట హాల్ టిక్కెట్‌తో పాటు ఫోటో ఐడెంటిటీ కార్డు తీసుకురావాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కె.గంగాధర్ అధికారులు పాల్గొన్నారు.

## ఆకతాయిలకు అడ్డాగా జిమ్ సెంటర్

- సమీపంలోనే బెల్ట్ షాప్
- రాత్రి వేళల్లో మత్తు పానీయాలతో దర్శనమిస్తున్న ఆకతాయిలు
- పట్టింపులేని అధికారులు
- అస్తవ్యస్తంగా మారిన జిమ్ కేంద్రం



**పెన్‌పహాడ్,18మే,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని గ్రంథాలయం, అంగన్వాడీ సెంటర్ల మధ్యలో ఉన్న ఖాళీ స్థలంలో ఏర్పాటు చేసిన జిమ్ సెంటర్ అకతాయిలకు అడ్డాగా మారింది. మత్తు పానీయాలకు బానిసలైన కొందరు వ్యక్తులు ఈ జిమ్ సెంటర్లో మత్తు పానీయాలు స్వీకరిస్తూ అనంతరం ఖాళీ సీసాలను ఇష్టారీతిగా పడవేయడంతో లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన జిమ్ కేంద్రం అస్తవ్యస్తంగా మారింది.దీంతోపాటు జిమ్ కేంద్రానికి సమీపంలోనే బెల్టు దుకాణం ఏర్పాటు చేయడంతో అకతాయిలకు ఆడింది ఆట పాడింది పాటగా మారింది. ఆరోగ్యపరంగా జిమ్ కేంద్రానికి విచ్చేస్తున్న సందర్శకులకు ప్రతి ఉదయం ఖాళీ మద్యం సీసాలు అస్తవ్యస్తంగా దర్శనమిస్తున్నాయి. దీంతోపాటు మద్యం మత్తులో ఈ ఆకతాయిలు రాత్రి వేళ్లల్లో ఎలా ప్రవర్తిస్తారో తెలియక స్థానిక ప్రజలు భయాంధోళకు గురవుతున్నారు.ఈ జిమ్ సెంటర్‌ను గత ప్రభుత్వం ఏర్పాటు చేయగా,వాటి నిర్వహణ బాధ్యతను గ్రామ పంచాయతీ అధికారులు తీసుకోవాల్సి ఉండగా, వాటిని పట్టించుకోక పోవడంతోపాటు ప్రతి రోజు జిమ్ కేంద్రాన్ని శుభ్రపరుచడంలో కూడా విఫలం అయ్యారని గ్రామ ప్రజలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.ప్రజలు ఆరోగ్యాన్ని మెరుగు పరుచుకోవడానికి ఏర్పాటు చేసిన ఈ జిమ్ కేంద్రాన్ని ఇప్పటికైనా అధికారులు పట్టించుకొని ఎప్పటికప్పుడు పర్యవేక్షణ నిర్వహించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలి

నల్లగొండ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన





**నల్లగొండ, ప్రభాతవార్త, ప్రతినిధి:** పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియపై శనివారం నల్లగొండ కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్లో కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లకు జరిగిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి దాసరి చందన హాజరయ్యారు. పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌లో అధికారులు, సిబ్బంది బాగా పనిచేశారని, ఇదే ఉత్సా హంతో ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. కౌంటింగ్ టేబుల్ వద్ద పాటించాల్సి న నియమాలు, తీసుకోవాల్సి న జాగ్రత్తలపై అలర్ట్‌గా ఉండాలన్నారు. కౌంటింగ్ ప్రక్రియలో ఏ చిన్న సమస్య తలెత్తిన వెంటనే ఆర్వో, ఏఆర్ఓల దృష్టికి తసీఉకురావాలన్నారు. ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్న ఎన్నికల నియమావళి కింద చర్యలు తీసుకుంటామని చెప్పారు. కౌంటింగ్ ప్రక్రియలో పాల్గొనే మైక్రో అబ్జర్వర్స్, కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, కౌంటింగ్ సెంటర్‌లోకి ప్రవేశించిన సమయం నుండి ఏఏ స్టేజీలలో ఎటువంటి పనులు చేయాలి ఎటువంటి పనులు చేయకూడదు అనే విషయాలకు సంబంధించి ట్రైనర్ బాలు వారికి విపులంగా వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి రెవిన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ పులిచింతల నటరాజన్, డీఆర్డీఓ నాగిరెడ్డి, నల్లగొండ దేవరకొండ, హుజూర్‌నగర్, సూర్యాపేట, చండూరు ఆర్డీవోలు, శిక్షణ కార్యక్రమాల నోడల్ అధికారి జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రామిక్‌లు హాజరయ్యారు.

# భక్తి శ్రద్ధలతో వాసవి మాత

## సామూహిక కుంకుమార్చనలు

నేరేడుచర్లటౌన్ మే 18 ప్రభాతవార్త

వాసవి మాత జయంతిని నేరేడుచర్లలో శనివారం వాసవి వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో మహిళలు సామూహిక కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు చేశారు. జోన్ చైర్మన్ కొత్త లక్ష్మణ్ పద్మ దంపతులు విరాళంగా ఇవ్వగా ప్రసాదాలు, చలివేంద్రం వద్ద మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు తాళ్లూరి లక్ష్మీనారాయణ, జోన్ చైర్మన్ వీరవల్లి శ్రీలత, వాసవి క్లబ్ అధ్యక్షులు గెల్లి లక్ష్మీనరసింహారావు, ప్రధాన కార్యదర్శి జూలూరు అశోక్, కోశాధికారి తాళ్లూరి శ్రీనివాస్, వనితా క్లబ్ అద్యక్షురాలు గెల్లి లక్ష్మీప్రసన్న,ప్రధాన కార్యదర్శి చెరుకు కవిత, సోమప్ప ఆలయ కమిటి మాజీ చైర్మన్ రాచకొండ



శ్రీనివాసరావు, మాజీ జోన్ చైర్మన్ గెల్లి మహాలక్ష్మి, మాజీ అధ్యక్షులు కందిబండ శ్రీనివాసరావు, ఊటుకూరి నటరాజ్, వీరవల్లి కోటేశ్వరరావు, తడకమళ్ల పరమేశం, పాల్వాయి గోపాలకృష్ణ, భువనగిరి అంజయ్య, నీలా శ్రీనివాసరావు, గుంటూరు శ్రీను, మాశెట్టి మోహన్, ఓరుగంటి శ్రీనివాసరావు, పోతుగంటి సత్యనారాయణ, కిషన్, భువనగిరి కళావతి, కళ్యాణి, ధనలక్ష్మి, రాజ్యలక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# మేళ్లచెరువులో ప్రభుత్వ కాలేజీ ఏర్పాటు చేయాలి

## 50 గ్రామాల విద్యార్థిని విద్యార్థులకు సౌకర్యం కల్పించాలి

మేళ్లచెరువు మే 18 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్లచెరువులో శనివారం జరిగిన సిపిఎం, సిఐటియు మండలస్థాయి సమావేశంలో సంఘ జిల్లా బాధ్యులు వట్టెపు సైదులు మాట్లాడుతూ మేళ్లచెరువులో వెంటనే ప్రభుత్వ కాలేజీ ఏర్పాటు చేయాలని కోరారు. సుమారు 50 గ్రామాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థుల సౌకర్యం కోసం యుద్ధప్రాతిపదికన జూనియర్ కాలేజీ మంజూరు చేయాలన్నారు. మండలంలో 10వ తరగతి వరకే చదువుకునే అవకాశం ఉన్నదని, 10వ తరగతి పూర్తయిన తర్వాత ఇంటర్ చదవడం కోసం ఈ ప్రాంత 50 గ్రామాలకు చెందిన బాల బాలికలు ఇంటర్ చదవడం కోసం కోదాడ కాలేజీలకు వెళ్లవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం మేళ్లచెరువు పరిసర గ్రామాల్లో సుమారు 500 మంది విద్యార్థులు 10వ తరగతిలో ఉత్తీర్ణులవుతున్నారని, 10వ తరగతి పూర్తయిన తర్వాత ఇంటర్ చదువుకునే అవకాశం లేక ముఖ్యంగా ఆడ పిల్లలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. మండలంలోని నూటికి నూరు శాతం 10వ తరగతిలో మార్కులు సాదించిన బాలికలు ఇక్కడ ఇంటర్ కాలేజీకి లేకపోవడం వల్ల 10వ తరగతితోనే చదువును ఆపివేస్తున్నారని అన్నారు. చదువుల కోసం ప్రతినిత్యం అమ్మాయిలను ఆటోలలో, బస్సులలో కోదాడ పంపేందుకు బాలికల తల్లిదండ్రులకు ధైర్యం సరిపోక తమ తమ కూతుళ్లను 10వ తరగతితోనే చదువులు ఆపేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా బాలికల చదువులను ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని మేళ్లచెరువులో జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసి అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సమావేశంలో అన్ని గ్రామాల నాయకులు, విద్యార్థి సంఘాలు అధిక సంఖ్యలోపాల్గొన్నారు.

# పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని విజయవంతం చేయాలి

వేములపల్లి ప్రభాతవార్త:

దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని విజయవంతం చేయాలని సీపీఎం మాడ్గులపల్లి మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్ అన్నారు. శనివారం వేములపల్లి మండల కేంద్రంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాత, మాజీ ఎమ్మెల్యే, ఎంపీ కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సభను నిర్వహించడం జరుగుతుందన్నారు. సభకు మండలంలోని మండల కమిటీ సభ్యులు పార్టీ, అనుబంధ శాఖల కార్యదర్శులు, పార్టీ సభ్యులు, సానుభూతి పరులు, పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అవినీతి మాయమాటలు చెప్పి గద్దనెక్కుతున్నటువంటి పాలకులు ప్రజల్ని మోసం చేస్తూ కుర్చీలకు మాత్రమే పరిమితమై ప్రజాసమస్యలను విస్మరిస్తున్న పరిస్థితి నేలకొందన్నారు. ప్రజలకు ఎన్నికలలో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఎన్నికలముందు ఒక మాట ఎన్నికల తర్వాత ఇంకో తీరుగా



ప్రవర్తిస్తున్నటువంటి నేటి నాయకులు, అప్పటి ఇప్పటి తరానికి ఎప్పటికైనా ఆదర్శంగా ఉన్నటువంటి నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య అని ఆయన ఆశయ సాధనలో నేటితరం యువత కమ్యూనిస్టు పార్టీ వైపు అడుగులు వేసి ముందుకు రావాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఎం పార్టీ మండల నాయకులు పాల్వాయి రాంరెడ్డి, కోడిరెక్క వెంకన్న, వడ్డగాని సైదులు, వీరయ్య, మల్లయ్య, మట్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు గుర్రై గొర్రెల కాపరికి తీవ్రగాయాలు

వేములపల్లి ప్రభాతవార్త:

పిడుగుపాటుకు గుర్రై గొర్రెల కాపరికి తీవ్రగాయాలు అయిన సంఘటన శనివారం వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆమనగల్లు గ్రామానికి చెందిన బయ్యా వెంకన్న వృత్తిరీత్యా గొర్రెల కాపరికావడంతో రోజు మాదిరిగ గొర్లను తోలుకొని కాయడానికి వెళ్లాడు. అకస్మాత్తుగా ఊరుములు, మెరుపులతో కురిసిన వర్షానికి గొర్రెలను మేపుతున్న పరిసర ప్రాంతంలో పిడుగుపడడంతో బయ్యా వెంకన్నకు తీవ్రగాయాలు అయ్యాయి. గమనించిన స్థానికులు 108కు ఫోన్ చేసి అంబులెన్స్ సహాయంతో చికిత్స నిమిత్తం సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



# 108లో ఉద్యోగ అవకాశాలు

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

108 అంబులెన్స్‌కి సంబంధించి వాహనాలపై ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్, పైలెట్ల ఉద్యోగ అవకాశాలు జిల్లాలో అత్యవసర సేవలందించడానికి ఈఎంటీ(ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్) పోస్టులకు ఆసక్తి కలిగిన అభ్యర్థులు నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు జిల్లా మేనేజర్ శివరాం, ప్రోగ్రాం మేనేజరు నసీరుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈఎంటీ ఉద్యోగానికి సైన్స్ గ్రూపులో డిగ్రీ(డిప్లొమా ఇన్ ఈఎంటీ, బీఎస్సీ (బైపీసీ)), పదవ తరగతి పూర్తి చేసి ఏఎన్ఎం, జీఎన్ఎం చేసినవారు, ఎంఎల్టి, డిఎంఎల్‌టి ల్యాబ్ టెక్నీషియన్ చేసి ఉండి 30 సంవత్సరాలలోపు వయస్సు ఉన్న వారు అర్హులు, ఎంపికైన వారికి ట్రైనింగ్ 45 రోజులు ఉంటుందన్నారు. మూడు నెలలు 108 అంబులెన్స్‌లో డ్రైవర్‌గా పనిచేయుటకు పదవ తరగతి పాసై ఉండి డ్రైవింగ్ లైసెన్స్ బ్యాడ్జ్ నెంబర్ వచ్చి ఉండాలని తెలిపారు. యాదాద్రి జిల్లా సోమవారం భువనగిరి జిల్లా ఆసుపత్రి 108 కార్యాలయం నందు ఉదయం 10 గంటలకు సంప్రదించాలని, అర్హులైన అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్‌లతో పాటు ఒక సెట్ జీరాక్స్ కాపీలతో రావాలని తెలిపారు. వివరాలకు 9154865040 ,9985457070 నెంబర్లకు సంప్రదించాలని సూచించారు.

## హుజూర్ నగర్ వార్త

# ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవం

మేళ్లచెరువు మే 18 ప్రభాతవార్త

స్థానిక శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో శనివారం 331వ ఆరాధన మహోత్సవ కార్యక్రమాలు అత్యంత ఘనంగా జరిగాయి, అర్చనలు, అభిషేకములు, పారాయణములు, దీపప్రార్థనలు, హారతులు, దైవనామస్మరణ భజనలు, అన్నప్రసాద వితరణ, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు కన్నుల పండువగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో పదిలోజు శంకరాచారి, జనిగె వెంకటేశ్వర్లు, మహాలక్ష్మమ్మ, సీతమ్మ, శంభిరెడ్డి, లక్ష్మయ్య, కోటేశ్వరరావు, వెంకటరమణతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీవెంకటేశ్వరుని పల్లకీ సేవలు

మేళ్లచెరువు మే 18 ప్రభాతవార్త

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా పల్లకీ సేవలు, పంచామృత అభిషేకములు, విష్ణుసహస్ర నామ పారాయణములు, సహస్రనామ అర్చనలు, హారతులు, దైవనామస్మరణ భజనలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో నరగిరినాథుని రంగభట్టరాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# డబుల్ అమౌంట్ బాధితులకు చట్టపరంగా న్యాయం

మర్రిగూడ,18మే,ప్రభాతవార్త:

నాంపల్లి సర్కిల్ పరిసర ప్రాంతాల పరిధిలోని మోసపూరిత డబల్ అమౌంట్ బాధితులు చట్టపరంగా న్యాయం పొందేందుకు నేరుగా నాంపల్లి సర్కిల్ పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని నాంపల్లి సిఐ ఏ.నవీన్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.గతంలో అమాయక ప్రజలను మోసగించినవారిపై కేసు నమోదు చేయడం జరిగిందని ,అనివార్య కారణాల వల్ల మరి కొందరు బాధితులు ఉన్నందున వారు ఈ పత్రిక ప్రకట చూసిన వెంటనే మర్రిగూడ పోలీస్ స్టేషన్‌లోగాని, సిఐ ఆఫీస్‌లో గాని సంప్రదించి తమ వద్ద ఉన్న డాక్యుమెంట్‌లను అందించి త్వరలో కోర్టులో నిందితులపై చార్జిషీట్ చేయడం బాధితులు కోర్టు ద్వారా న్యాయం పొందేవిదంగా సహకరించాలని సిఐ కోరారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

శాలిగౌరారం ప్రభాతవార్త:

శాలిగౌరారం మండలంలోని చిత్తలూరు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-2000 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం శనివారం నిర్వహించారు. ఆనాటి మధుర స్మృతులు నెమరు వేసుకుంటూ తమ ఉపాధ్యాయులతో కలిసి మిత్రులందరూ తమ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. దాదాపుగా 24 సంవత్సరాలు గడిచిపోయాయని, ఒకరికొకరు తమ కష్టసుఖాలను చెప్పుకుంటూ ఉపాధ్యాయులతో కలిసి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# రైతులు ఎవరు అధైర్య పడొద్దు: ప్రభుత్వ విప్

### -మల్లికార్జున రైస్ మిల్లును సందర్శించిన ప్రభుత్వ విప్

ఆలేరు ప్రభాతవార్త:

రైతులు ఎవరు అధైర్య పడవద్దని, చివరి గింజ వరకు ధాన్యం కొనగోలు చేస్తామని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు.. శనివారం ఆలేరు పట్టణ కేంద్రంలో మల్లికార్జున రైస్ మిల్లు, ఆలేరు మార్కెట్ కమిటీ యార్డ్‌ను గోదాములో నిల్వ ఉన్న ధాన్యాన్ని సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రాలలో ధాన్యం కొనుగోలు కొనసాగుతుందన్నారు. ఇప్పటికే నియోజకవర్గం కేంద్ర పరిధిలో దాదాపు కొనుగోలు పూర్తయిందని, ఇప్పుడు కొనుగోలు ప్రక్రియ చివరి దశలో ఉందన్నారు. ఇప్పటివరకు 25 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, ధాన్యం కొనుగోలుపై ప్రతిపక్షాలు రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. వర్షం వల్ల తడిసిన ధాన్యాన్ని కూడా కొనడం జరుగుతుందని, రైతులెవరు కూడా అధైర్య పడకుండా ఉండాలన్నారు. అతి త్వరలోనే మిల్లులోనే ఇంకా 30 లారీలు స్థానిక మార్కెట్ యార్డ్‌లో ధాన్యం నిల్వ కోసం ఏర్పాటు చేస్తామని



తెలిపారు. ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మోటకొండూర్ వైస్ ఎంపీపీ ఇల్లందుల మల్లేష్, ఎంపీపీలు గందమాల అశోక్, గుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం, పట్టణ అధ్యక్షులు ఎంఏ.ఏజాజ్, రాష్ట్ర ఓబీసీ మెంబర్ ఎగ్గిడి శ్రీశైలం, ముదిగొండ శ్రీకాంత్, జుకంటి రమేష్, ఆలేటి అనిల్, కుళ్ళ నర్సింహులు, సందుల సురేష్, కృష్ణ, పెరపు శ్రీశైలం, రాములు, కొన్నె మల్లేష్, మన్నే సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నను భారీ మెజారిటీతో గెలిపించాలి

ఆలేరు ప్రభాతవార్త:

నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రశ్నించే గొంతుకు తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆలేరు కురుమ ప్రధాన కార్యదర్శి జూకంటి రమేష్, సహాయ కార్యదర్శి పెరపు శ్రీశైలంలు అన్నారు. శనివారం తీన్మార్ మల్లన్న నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంకు హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కష్ట కాలంలో సామాన్య ప్రజలను విద్యార్థులను అన్ని విధాలా ఆదుకున్న ప్రపజా సేవకుడు తీన్మార్ మాల్లన్న అని కొనియాడారు. తనకున్న యావదాస్తిని సైతం ప్రభుత్వంకు ఇచ్చిన ఏకైక నాయకుడు మల్లన్న మాత్రమేనన్నారు. నిరుద్యోగులకు ప్రభుత్వ పరంగా ఉద్యోగాలు కల్పించచేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితే నేరుగా మాట్లాడి చొరవ



తీసుకుంటాడని పేర్కొన్నారు. సమస్యలన్నీ పరిష్కారం కావాలంటే పట్ట బద్రులైన విద్యార్థులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ప్రభ్తువ, ప్రైవేట్ సంస్థల్లో పనిచేసే పట్ట బద్రులందరూ కలిసి తీన్మార్ మల్లన్నకు ఒకటో ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కుక్కల కొకలకొండ మనోజ్, ఆంజనేయులు, మధు తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రిలో స్వామివారి నృసింహ జయంతి ఉత్సవాలు

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయంలో ఈనెల 20వ తారీకు సోమవారం నుండి 22వ తారీకు బుధవారం వరకు మూడు రోజులు స్వామివారి ప్రధానాలయం, అనుబంధ ఆలయం పాత లక్ష్మీనరసింహ స్వామివారి దేవాలయం పాతగుట్ట, యోగానంద లక్ష్మి నరసింహ స్వామి వారి దేవాలయం దబ్బగుంటపల్లిలో స్వామివారి నృసింహ జయంతి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించబోతున్నట్టుగా ఆలయ ఈవో భాస్కర్‌రావు తెలిపారు. స్వామివారి జయంతి ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా స్వామివారిని దర్శించుకునే విధంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టుగా ఆలయ ఈవో తెలిపారు.. ఈ కైంకర్యాల్లో భాగంగా 20వ తారీకు సోమవారం స్వస్తివాచనము, విశ్వక్సేన పూజ, పుణ్యావచనము, రుత్విక్ వరణం, లక్ష కుంకుమార్చన, తిరు వెంకటపతి అలంకార సేవతో ప్రారంభమై 22 తారీకు బుధవారం మూల వస్త్ర హవనములు, మహా పూర్ణాహుతి, కలశాభిషేకము, సాయంకాలం నృసింహ జయంతి, నరసింహ ఆవిర్భావం మహా నివేదన,



తీర్థ ప్రసాద గోష్టితో జయంతి ఉత్సవాలు ముగియనున్నట్లుగా తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని స్వామివారి ఆశీస్సులు పొందవలసిందిగా ఆలయ ఈవో భాస్కరరావు కోరారు.

## శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో హనుమాన్ మాలాధారణ భక్తుల సాముహిక భజన, అన్నప్రసాద కార్యక్రమం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శనివారం హనుమాన్ మాల ధారణ భఖ్తులు సామూహిక భజన, ప్రత్యేక పూజలు, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. శ్రీ పుల్లూరు అనం తలక్ష్మి ఫౌండేషన్ చైర్మన్ పుల్లూరు నాగబూషణం చిన్న కుమారుడు, ఎస్సీ గ్రూప్స్ బిల్డర్ డెవలపర్స్ ఎండి.పుల్లూరు ఉపేందర్ గుప్తా సహకారంతో హనుమాన్ మాలా ధారణ భక్తులకు అన్నప్రసాద వితరణ బిక్ష కార్యక్రమాన్ని నిర్వ హించారు. సుమారు వందమంది వివిధ



గ్రామాలకు చెందిన హనుమాన్ భక్తులు ఈ పూజలో పాల్గొన్నారు. మొదటగా సావ మాహికంగా భజనలు చేసి భక్తి గీతాలతో శ్రీ స్వామివారిని కొలిచారు. సిద్దిపేటకు చెందిన గందె శ్రీనివాస్ శ్రీ స్వామివారికి నైవేద్య సమర్పణ చేసి పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ట్రస్ట్, అభివృద్ధి సేవ కమిటీ సభ్యులు హనుమాన్ మాల ధారణ భక్తులకు అన్న ప్రసాద వితరణ బిక్షా కార్యక్రమాన్ని చేపట్టారు. బెజుగం రాజేశ్వర్, ఠాకూర్ స్వరన్ పాల్ సింగ్, బుడమ సత్యనారాయణ, నంగునూరు రాజేశ్వర్, బెజుగం శ్రీనివాసులు, నాళ్ల శేఖర్, పెద్ది సంతోష్, బెజుగం శేఖర్, గంగిశెట్టి రాజు, సోమసాని చంద్రం, చిన్నం చంద్రశేఖర్, కోనూరు బిక్షపతి తదితరులు ఉన్నారు. అనంతరం హనుమాన్ భక్తులు మాట్లాడుతూ.. కార్యక్రమం సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారని అభినందనలు తెలియజేశారు.

## యాదాద్రి భువనగిరి వార్త

## ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు

ఆలేరు ప్రభాతవార్త:



శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు పురస్కరించుకొని, శనివారం పట్టణ కేంద్రంలో స్థానిక శివాలయంలో సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి పంచామృత అభిషేకాలు, కుంకుమార్చనలు విశేష పూజలు, వైశ్యులందరూ అమ్మవారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐవీఎఫ్ యాదాద్రి భవన జిల్లా అధ్యక్షుడు సారాబు సంతోష్ కుమార్, జిల్లా మహిళా అధ్యక్షురాలు సముద్రాల కల్పన, ఆలేరు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు అయిత వెంకటేష్, మురారి శెట్టి రాజేశ్వర్, బెల్దె వెంకటయ్య, సముద్రాల శ్రీనివాస్, సొల్లేటి ప్రతాప్, సొల్లేటి నాగయ్య, సముద్రాల శ్రీధర్, సముద్రాల రవి, ప్రొద్దుటూరు మల్లికార్జున్, తోట ప్రశాంత్, వచ్చు మనికంట, బెల్దే సంతోష్, మురారి శెట్టి వెంకటేష్, మురారిశెట్టి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు

గుండాల ప్రభాతవార్త:



ఆర్యవైశ్య ఆరాధ్య దైవమైన శ్రీ వాసవి మాత జయంతిని పురస్కరించుకొని శనివారం మండల కేంద్రంలోని గ్రంధాలయ ఆవరణలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి మాత్ర చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి జయంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు బజ్జూరి నాగరాజు, అల్ట్రా డైరెక్టర్ ఇమ్మడి దశరథ, గట్టు సత్యనారాయణ, బుక్క బాలరాజు, కొత్త రమేష్, బుక్క యాదగిరి, కొత్త గణేష్, బుక్క సుధాకర్, శ్యామ్ శెట్టి శ్రీనివాస్, తాడిశెట్టి లింగమూర్తి, కొత్త సంతు, బుక్క చందు, బజ్జూరి కిరణన, శ్యామ్ శెట్టి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



శనివారం వాసవి నిత్యాన్నదాన సత్రము, వృద్ధాశ్రమం ట్రస్ట్ సురేంద్రపురి నందు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉదయం శ్రీ అమ్మవారి మూలవిరాట్ విశేష పంచామృత అభిషేకాలు సామూహిక కుంకుమార్చన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్రం వ్యవస్థాపక అధ్యక్షులు ఐతరాములు, ప్రధాన కార్యదర్శి ఇరుకుల రామకృష్ణ, కోశాధికారి బీల విజయ్ కుమార్, ట్రస్టీలు తదితరులు పాల్గొన్నారు.

# కాన్పుల సంఖ్యను పెంచాలి



### కాన్పుల సంఖ్యను పెంచాలి
### పేదల ప్రజలకు మెరుగైన వైద్యమే లక్ష్యం
### -రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్‌కుమార్

*మిర్యాలగూడ, మే 18 ప్రభాతవార్త*

ప్రభుత్వ ఏరియా అసుపత్రిలో కాన్పుల సంఖ్యను పెంచాలని వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్‌కుమార్ అదేశించారు. ప్రభుత్వ అదేశాల మేరకు శనివారం మిర్యాలగూడ ఏరియా అసుపత్రిని అకస్మికంగా తనిఖీ చేశారు. ఏరియా అసుపత్రిలోని ల్యాబ్,వార్డులను, థియేటర్‌లను పరిశీలించి రోగులతో మాట్లాడి వైద్యం అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నిబంధనల మేరకు నెలకు సుమారు 200 కాన్పులు చేయాల్సి ఉండగా మిర్యాలగూడ ఏరియా అసుపత్రిలో వంద వరకు కాన్పులు అవుతున్నాయన్నారు. రోగులు వైద్య సేవలను పొందేందుకు ఇబ్బంది పడకుండా డాక్టర్లు వారందించే వైద్య విభాగాలపేర్లతో కూడిన బోర్డులను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వైద్యుల సంఖ్య పెంచడంతో పాటు సదుపాయాలను కల్పించినట్లు తెలిపారు. పేదల ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు డాక్టర్లు కృషి చేయాలన్నారు. అదే విధంగా ఏరియా అసుపత్రిలోని అదనపు భవన నిరా ్మణాలనుపరిశీలించారు. పనులు పూర్తయ్యేందుకు చర్యలు చేప డుతావ ఎన్నారు. జిల్లాలోని నకిరేకల్, దేవరకొండ, నల్లగొండ అసుత్రులను తనిఖీ చేయనున్నట్లు తెలిపారు. అయన వెంట జిల్లా వైద్య సమన్వయ అధికారి మాత్రునాయక్, సూపరింటెండెంట్ శ్రీనివాస్‌సమరద్‌లున్నారు.




## పిగుడుపాటుకు గొర్రెలు మృతి
### రూ.1.50లక్షల నష్టం

*మిర్యాలగూడ, మే 18 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మండలం జైత్యా తండాలో శనివారం పిడుగుపడి గొర్రెలు మృతి . స్థానికులు తెలి ఎ ిన వివరాల ప్రకారం అదే గ్రామానికిచెందిన మాలోతు లావూర్య శనివారం గొర్రెలు మే ే ఎందుకు వెళ్లాడు. వర్షం కుం ుస్తు ఒడడంతో గొర్రెల మందను చెట్టు కింద నిలిపివేశాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు పిడుగు గొర్రెల మందపై పడింది. దీంతో 13 గొర్రెపొట్టేలు, 2 మేకపోతులు అక్కడికక్కడే చనిపోయాయి. పొట్టేలు మృతి చెందడం వలన రూ.1.50లక్షల నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయాడు. ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి అదుకోవాలని గ్రామ మాజీ సర్పంచ్ పాశం నర్సింహ్మారెడ్డి, ఉపసర్పంచ్ చిర మల్లేష్‌యాదవ్‌లు కోరారు.

# అక్రమంగా చెరువు మట్టి తరలిస్తున్న దళారులపై చర్యలు తీసుకోవాలి

### జిల్లా ప్రధానకార్యదర్శి పరంగి రాము

*మిర్యాలగూడ, మే 18 ప్రభాతవార్త*

గ్రామాల్లోని చెరువుల మట్టిని అక్రమంగా తరలిస్తున్న దళారులపై చర్యలు తీసుకోవాలని ఫార్వర్డ్‌బ్లాక్ పార్టీ నల్లగొండ జిల్లా ప్రధానకార్యదర్శిపరంగి రాము కోరారు. శనివారం స్థానిక అల్ ఇండియా ఫార్వర్డ్‌బ్లాక్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన డివిజన్ కమిటి సమావేశంలో అయన మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలోని చెరువులన్నీ ఎండకాలం తీవ్రతతో ఎండిపోయాయని, దీనిని అసరా చేసుకున్న కొంతమంది దళారులు, ఇటుక బట్టీల వ్యాపారులు చెరువులో ఉన్నటువంటి మట్టిని అక్రమంగా తరలిస్తున్నారన్నారు. రైతుల ముసుగులో మట్టి వ్యాపారులు అదునుగా తీసుకొని జెసిబిలతో నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో విచ్చలవిడిగా మట్టిని తరలిస్తున్నప్పటకీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం




లేదన్నారు. అక్రమంగా తరలిస్తున్న దళారులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అనుబంధ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ఎండి జలీల్‌బాబా, చెన్నబోయిన నర్సమ్మ, పద్మ, కూరపాటి మహేష్, విద్యార్థిసంఘం జిల్లా నాయకులు ఉబ్బపల్లి మురళి తదితరులు పాల్గొన్నారు.

## బిఅర్‌ఎస్ అభ్యర్థిని గెలిపించాలి
### మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

*మిర్యాలగూడ, మే 18 ప్రభాతవార్త*



నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో బిఅర్‌ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిని గెలిపించాలనిమిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్నాహకసమావేశంలో అయన మాట్లాడుతూ జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి సహా కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు ఇచ్చిన హామీల సాధనకు పట్టభద్రులంతా బిఅర్‌ఎస్ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. ఈనెల 21న పట్టణంలోని రామచంద్రగూడెంఎస్‌విగార్డెన్స్‌లో నియోజకవర్గస్థాయి ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగామాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ బిఅర్‌ఎస్ పార్టీ అభ్యర్థి రాకేష్‌రెడ్డిలు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, నాయకులు అన్నభీమోజు నాగార్జునాచారి, యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, బిఅర్‌ఎస్ నాయకులు కరీం, కౌన్సిలర్లు, వార్డుల ఇంచార్జి పూనాటి లక్ష్మినారాయణ, గంగుల బిక్షంయాదవ్, ఐల వెంకన్నగౌడ్, కోదాటి రమా, ఎండి షోయబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్‌సెట్ ఫలితాల్లో కేఎల్‌ఎన్ విద్యార్థుల విజయకేతనం

### 275వ ర్యాంక్‌తో సత్తా చాటిన కృష్ణ

*మిర్యాలగూడ, మే 18 ప్రభాతవార్త*

ఎఫ్‌సెట్ 2024 ఫలితాల్లో మిర్యాలగూడ పట్టణంలోని కేఎల్‌ఎన్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. అత్యుత్తమ ర్యాంక్‌లతో జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచినట్లు కళాశాల కరస్పాండెంట్ కిరణ్‌కుమార్ తెలిపారు. బి. అద్విత్ కృష్ణ 275 ర్యాంక్, సమీర్-1278 ర్యాంక్, డి.అరవింద్-3547ర్యాంక్, పి.సంజన-4305, అర్.అనిత-8448, సిహెచ్ శృతికీర్తన-10690, రేణుక-14085, జి .జ ్యోతి -162 12,అం ్.శ్రావణ్‌కుమార్-17865,సిహెచ్ పవన్‌కుమార్-17865లు సాధించినట్లు పేర్కొన్నారు. వీరితో పాటు 30మంది విద్యార్థులు 30 వేల లోపు ర్యాంక్‌లు సాధించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులను కళాశాల



డైరెక్టర్స్ పిఎల్‌ఎన్‌రెడ్డి, తమ్ములపల్లి హన్మంతరెడ్డి, నరేందర్‌రెడ్డి, చైతన్యలు అభిన ందించారు. అ నంతరం పట్టణంలోని చర్చి రోడ్డులోని కేఎల్‌ఎన్ బాలుర కళాశాల, హనుమాన్‌పేట బాలికల జూనియర్ కళాశాలల వద్ద బాణ సంచకాలు కాల్చి విజయోత్సవాలు జరుపుకున్నారు.

## రాకేష్ రెడ్డి విజయానికి కృషి చేయాలి
### రాంచందర్ నాయక్

*త్రిపురారం,18మే,ప్రభాతవార్త:*



వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ బారాస అభ్యర్థి ఎనుగుల రాకేష్‌రెడ్డి విజయానికి అందరూ కృషి చేయాలని ట్రైకార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ అన్నారు. పట్టభద్రుల ఎన్నికల సమావేశంలో భాగంగా శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల సమస్యల పరిష్కారం కొరకు గత నాలుగు పర్యాయాలు భారాస అభ్యర్థులు కృషి చేశారని, .మండలంలోని నమోదైన పట్టభద్రులందరి చిరునామాల, చరవాణి నెంబర్ల ద్వారా ఓటర్లను అభ్యర్థించేందుకు నాయకులందరూ సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పామోజు వెంకటాచారి, శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు జానయ్య, శ్యాంసుందర్‌రెడ్డి, సత్యనారాయణ, కృష్ణ,దస్తగిరి, యాదయ్య,తదితరులు ఉన్నారు.

## గుర్వయ్య అశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

*మిర్యాలగూడ, మే 18 ప్రభాతవార్త*



కామ్రేడ్ పేలపోలు గుర్వయ్య అశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్ అన్నారు. శనివారం మిర్యాలగూడ మండలం జప్తివీరప్పగూడెంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు గుర్వయ్య రెండో వర్థంతి సందర్భంగా అయన విగ్రహం వద్ద నివాళులర్పించారు. అనంతరం అయనమాట్లాడుతూ ఈ దేశంలో సమ సమాజ స్థాపన ఒక ఎర్రజెండా పార్టీతో సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు మండల కార్యదర్శి రవినాయక్, మండల కమిటి సభ్యులు ఉన్నం వెంకటేశ్వర్లు, ఎంపిటిసి చలపతిరావు, నాగయ్య, మాజీఎంపిపి జిందా, నాయకులు పేలపోలు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, నాగరాజు, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు మూగజీవాలు మృతి

*త్రిపురారం,18మే,ప్రభాతవార్త:*



మండలంలోని లోక్యా తండాలో శనివారం కురిసిన అకాల వర్షంతో పిడుగు పడి రెండు మేకపోతులు , గేదె మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన రామావత్ బాలు నాయక్ తమ మేకపోతులను పొలంలో మేప ుతుండగా ఆకస్మికంగా పిడుగు పడి అవి మృతి చెందినట్లు తెలిపారు. అదేవిదంగా గ్రామానికి చెందిన దనావత్ కొండలుకు చెందిన గేదెపై పిడుగు పడి మృతి చెందినట్లు తెలిపారు. ఈ ఘటనలో సుమారు లక్ష రూపాయలు ఆస్థినష్టం జరిగినట్లు ,బాధితులను ఆదుకోవాలని కోరుతున్నారు.

# భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వాడాలి

### శాస్త్రవేత్త ఎ.కిరణ్

పెన్‌పహాడ్,18మే,ప్రభాతవార్త:

భూసార పరీక్ష ఆధారంగా రైతులు ఎరువులను వాడాలని కృషి విజ్ఞాన కేంద్రం గడ్డపల్లి మృతిక శాస్త్రవేత్త ఎ.కిరణ్ కోరారు. శనివారం మండలంలోని మాచారం ఆవాసం అనిరెడ్డిగూడెం గ్రామంలో భూసార పరీక్షకు మట్టి నమూనా సేకరించే విధానంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించి మాట్లాడుతూ రెండు సంవత్సరాలకు ఒక్కసారైనా ప్రతి రైతు తమ భూమి యొక్క మట్టి నమూనాను సేకరించి భూసార పరీక్ష చేయించుకుని దానికి అనుగుణంగా ఎరువులు వాడాలని తెలిపారు.ఎండాకాలం తొలకరి వర్షాలకు వేసవి దుక్కులు చేసుకొని పశువుల ఎరువులు,పచ్చిరొట్ట ఎరువులు వేసుకున్నట్లయితే భూసారం పెరుగుతుందని తెలిపారు.అనంతరం రైతులుకు మట్టి నమూనా సేకరించే విధానాలను వివరించారు.రైతులు తమ యొక్క మట్టి నమూనాలను సేకరించి కెవికె గడ్డిపల్లి నందు ఇచ్చినట్లయితే రైతులకు



భూసార ఆరోగ్య పత్రాలను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్త డి.ఆదర్శ్,కెవికె సిబ్బంది బచ్చు వెంకటేశ్వర్లు, జి.సంతోష్,రైతులు పి.జనయ్య, రామయ్య, బి.లింగయ్య,బి.సోములు,వి.సైదులు, వి.దేవయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెడికల్ క్యాంపుకు విశేష స్పందన

### 250 మందికి వైద్య పరీక్షలు

పెన్‌పహాడ్,18మే,ప్రభాతవార్త:

మండల పరిధిలోని లింగాల గ్రామంలో స్వయం కృషి సొసైటీ అండ్ ది రైట్ వే ఆఫ్ గ్లోబర్ ఆర్గనైజేషన్ కామినేని నార్కెట్‌పల్లి వారి సౌజన్యంతో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దొంగరి గోపికృష్ణ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపుకు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన 250మందికి ఉచిత జనరల్ పరీక్షలు నిర్వహించి , ఆపరేషన్ అవసరమైన 72మందిని ఆపరేషన్‌లకోసం సిఫారస్ చేసినట్లు ఆ సంస్థ జనరల్ మేనేజర్ గడ్డం సాంబశివరావు తెలిపారు.దొంగరి గోపి కృష్ణ మాట్లాడుతూ గ్రామంలో ఉచిత వైద్య శిభిరం నిర్వహించడం అభినందనీయమని ,అందుకు గ్రామ ప్రజలు వారికి రుణపడి ఉంటారన్నారు.గ్రామంలో సేవాధృకృధంతో రోగులకు ,గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ముందుకు వచ్చిన స్వయం కృషి సంస్థను,అందుకు సహకరించిన దొంగరి గోపి కృష్ణను గ్రామ ప్రజలు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో స్వయం కృషి సంస్థ జనరల్ మేనేజర్ గడ్డం సాంబశివరావు,



డైరెక్టర్ గుద్దేడి శామ్యూల్,చీఫ్ కోఆర్డినేటర్ జిల్లేపల్లి జాషువా, బిక్కుమల్ల అంజన్,నాయకులు జూకురి గాంధీ, దొంగరి రత్నమాల,సుంకరి గౌతమి, పాల్వాయి ప్రభాకర్, నల్లపు శ్రీనివాస్,రణపంగ విద్యాసాగర్,రణపంగ దుర్గయ్య, సైదులు, శేఖర్,కృష్ణయ్య, లొడంగి నాగేష్,ఎరమాద శంకర్, రణపంగ చరణ్ రాజ్,రాములు, డాక్టర్లు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాసవి మాత జన్మదిన వేడుకలు

ప్రభాతవార్త, సూర్యాపేట:



పార్వతి దేవి అంశయైన శ్రీ వాసవి మాత 1029వ జన్మదిన వేడుకలను శనివారం జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మూల విరాట్ శ్రీ వాసవి మాతకు, శ్రీ గణపతికి, నగరేశ్వర స్వామివార్లకు 108 కలశములతో పంచామృత అభిషేకాలు నిర్వహించారు. వాసవి మాత జన్మదిన సందర్భంగా 102 ఆర్యవైశ్య గోత్రికులచే ప్రత్యేక కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అనంతరం వాసవి మాత పారాయణం, శ్రీలలితా మాత పారాయణాన్ని భక్తులు సామూహికంగా పటించారు. ఆలయ అర్చకులు గోపూజ, గణపతి పూజ. పుణ్యాహవాచనం, మండపరాధన గణపతి హోమం నిర్వహించారు. మహిళలు తమ ఇంటి వద్ద తయారు చేసుకోవచ్చిన 102 రకాల ప్రసాదాలను అమ్మవారికి నైవేద్యంగా సమర్పించి భక్తులకు వితరణ చేశారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు సింగిరికొండ సురేందర్, ఉఫాధ్యక్షులు సింగిరికొండ రవీందర్ కోశాధికారి పోలా రాధాకృష్ణ కమిటీ సభ్యులు రాచర్ల కమాలాకర్, కలకోట లక్ష్మయ్య, తోట శ్యాం ప్రసాద్, రాచర్ల వెంకటేశ్వరరావు పబ్బతి వేణుమాధవ్, చల్లా లక్ష్మీకాంత్, రాచకొండ శ్రీనివాస్, దేవరశెట్టి సత్యనారాయణ, రాచర్ల వెంకటేశ్వరరావు, పసుపర్తి కృష్ణమూర్తి, జ్యోతి, పల్లవి, పారేపల్లి జ్యోతి, స్వాతి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో నాలుగు గేదెలు మృతి

నూతనకల్,18మే,ప్రభాతవార్త:



మండల పరిధిలోని అలుగునూరు గ్రామంలో విద్యుత్ షాక్‌తో నాలుగు గేదెలు మృతి చెందిన సంఘటన శనివారం జరిగింది.బాధితుడు దిండిగాల లింగరాజుకు చెందిన నాలుగు గేదెలు మేతకు వెళ్లి నేలను ఆనుకునే విదంగా ఉన్న విద్యుత్ తీగలు తగలటంతో విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాయి.విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతోనే తమ గేదెలు మృతి చెందాయని రైతు బోరున విలపించాడు.రైతుకు సుమారు 2లక్షల నష్టం జరిగిందని, ఆ రైతును ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.విద్యుత్ షాక్‌తో నాలుగు గేదెలు మృతి

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డిప్యూటీ డీఎంహెచ్‌వో

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం డిప్యూటీ డిఎంహెచ్‌వో శిల్పిని సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు. అనంతరం ప్రపంచ రక్తపోటు దినోత్సవం సందర్భంగా



సిబ్బందికి అవగాహన సదస్సును నిర్వహించారు. రికార్డులు అన్ని పరిశీలించి అన్ని మంచిగా ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ రుచిర, స్టాఫ్ నర్స్ అంజలి, ఫార్మసిస్ట్ మహేశ్వరి, ఎంపీహెచ్‌ఏ సునీల్, ఆశ, సుహాసిని, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త

మెతే, పెన్‌పహాడ్, సూర్యపేట,ఆత్మకూర్,

# వార్త పత్రిక కథనానికి స్పందన

### వాటర్ ప్లాంట్‌ను పరిశీలించిన అధికారులు

పెన్‌పహాడ్,18మే,ప్రభాతవార్త:



మండల పరిధిలోని లింగాల గ్రామంలో నీటి శుద్ధి కేంద్రం "గంట పని చేసేత మరో గంట పని చేయదు" అనే వార్త కథనం పత్రికలో శనివారం ప్రచురింపబడటంతో స్పందించిన అధికారులు ఎంపిడివో వెంకటేశ్వర్‌రావు, ఎంపివో నరేష్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాస్ గ్రామంలోని వాటర్ ప్లాంట్‌ను సందర్శించి స్థానిక కార్యదర్శి రమేష్ నాయక్‌ను సమస్యను అడిగి తెలుసుకోగా, ప్లాంట్ ఏర్పాటు చేసిన స్కీం బోరులో నీరు అందకపోవడంతో ఇబ్బంది తలెత్తిందని తెలిపారు.వాటర్ ప్లాంట్‌కు మిషన్ భగీరథ నీటిని సరఫరా చేసి ప్లాంట్ వద్ద నిరంతరం శుద్ధ జలాలు అందేవిదంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దారావత్తు రమేష్ నాయక్, గ్రామ పంచాయతీ సిబ్బంది నాగరాజు, శ్రీనివాస్, వెంకటయ్య, నారాయణ, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు నాలుగు మేకలు మృతి

మోతె,18మే,ప్రభాతవార్త:

పిడుగుపాటుకు నాలుగు మేకలు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కొత్త గూడెం గ్రామ శివారులో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం మద్యాహ్నం పిడుగు పడటంతో సంకోజు



సత్యనారాయణ చారికి చెందిన నాలుగు మేకలుమృతి చెందాయి.పిడుగు పడే స్థలానికి సత్యనారాయణచారి కొద్ది దూరంలో ఉండటంతో అతడు ప్రాణాలతో బయటపడ్డాడు.మేకల విలువ 50 నుండి 60 వేల వరకు ఉంటుందని ,ప్రభుత్వం తనను ఆదుకోవాలని కోరారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ

త్రిపురారం,18మే,ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని బైరం రవి(జార్జి రవి) భార్య బైరం దేవేంద్ర అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతి చెందారు. నిడమనూరు ఏఎంసి మాజీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి శనివారం మృత దేహాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట మీసాల సతీష్, బూరుగు రూప్ రావు,తదితరులు ఉన్నారు. అదేవిదంగా ఎంపిపి గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్‌రెడ్డి దేవేంద్ర మృతదేహానికి నివాళులర్పించి , కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆయన వెంట జానయ్య, చిలుముల శీను,తదితరులు ఉన్నారు.

## వాసవీమాత ఆలయంలో ప్రత్యేక పూజలు

*కొండమల్లేపల్లి, మే 18 (ప్రభాతవార్త):*

ఆర్యవైశ్య ల ఇలవేల్పు ఐన వాసవీమాత జయంతిని పురస్కరించుకుని శనివారం స్థానిక వాసవీమాత ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వాసవీమాత విగ్రహానికి అభిషేకాలు,కుంకుమార్చన తదితర పూజలను అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణాధ్యక్షుడు ఊరె జనార్ధన్, కార్యదర్శి గౌరు వెంకటేశ్వర్లు, కామిశెట్టి పాండరయయ, తేరటిపల్లి బుచ్చిరాములు, విఠల్, సోమ జగన్, బూర్గు కుమార్, హరిప్రసాద్,



మిర్యాల శ్రీనివాస్, దొడ్డి మధు, పూజారి నాగార్జునశర్మ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ ఉపేందర్ మృతి పట్ల పలువురు నాయకులు సంతాపం

*తుంగతుర్తి, మే 18 (ప్రభాతవార్త):*

40ఏళ్ల డాక్టర్ వృత్తిలో ఎంతో మంది పేదలకు సేవలు అందించిన ఘనత డాక్టర్ పోశం ఉపేందర్ దేనని ఎమ్మెల్యే మందుల సామేల్, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డిలు అన్నారు శనివారం మండల కేంద్రంలోని పోశం ఉపేందర్ భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మృతదేహంతో అంతిమ యాత్ర చేశారు. నివాళులర్పించిన వారిలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధకిషన్‌రావు, టీపీసీసీ సభ్యులు గుడిపాటి నర్సయ్య, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుమల ప్రగడ



రాహుల్, మండలాధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, సుంకరి జనార్ధన్, పెండెం రామ్మూర్తి, మద్దె కృష్ణమూర్తి, నల్లు రామచంద్రారెడ్డి, డిప్లనాయక్, కేతిరెడ్డి విజయకుమార్ రెడ్డి, పెదబ్బోయిన అజయ్, రాంబాబు యాదవ్, డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ సంతోష్, జర్నలిస్టు ఒరుగంటి శ్రీనివాస్, కొండగడుపు ఎల్లయ్య, గుండగాని రాము, పూసపెల్లి యాదగిరి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ధన్వంతరి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

*యాదగిరిగుట్ట (ప్రభాతవార్త):*



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం సైదాపూర్ గ్రామంలో ధన్వంతరి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యాగశాలలో నిర్వహిస్తున్న హోమంలో పాల్గొన్నారు. బీర్ల ఐలయ్యకి ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేశారు. ఆలయ నిర్వాహకులు స్వామివారి చిత్రపటానికి అందజేశారు.

## దివీస్ ల్యాబొరేటరీస్ సౌజన్యంతో దర్మారెడ్డిపల్లి కాల్వ మరమత్తు

*వలిగొండ (ప్రభాతవార్త):*



మండలంలోని గోకారం గ్రామంలోని రామసముద్రం చెరువునకు నర్మారెడ్డిపల్లి కత్వ ద్వారా వచ్చే కాలువలో గుర్రపుడెక్క ఆకు పేరుకుపోవడంతో శనివారం చౌటుప్పల్ మండలంలోని దివీస్ ల్యాబొరేటరీస్ సౌజన్యంతో గుర్రపుడెక్క తొలగింపు కార్యక్రమాన్ని డీఈ కృష్ణారెడ్డి, ఏఈ సదానందంలు ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఈ మాట్లాడుతూ.. గోకారం, సంగం గ్రామాల రైతాంగానికి దివీస్ ల్యాబొరేటరీస్ చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో దివీస్ అధికారులు మల్లూరి వెంకటరాజు, లింగరావు, వెంకటేశ్వర్లు, గ్రామపెద్దలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన పట్టువస్త్ర కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జడ్పీవైస్ చైర్మన్ కర్నాటి లింగారెడి

*పెద్దవూర, మే 18 (ప్రభాతవార్త):*



మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మల నాగార్జునచారి కుమారుల నూతన పట్టువస్త్ర కార్యక్రమం పాల్గొని చిన్నారులను మాజీ జడ్పీవైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలోబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి శేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ శంకర్‌నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పబ్బు యాదగిరి గౌడ్, కాంగ్రెస్ నాయకులు కర్నాటి ముని, బోయ నరేందర్ రెడ్డి, పూర వెంకన్న, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, కిలారి మురళీకృష్ణ, బొడ్డు వెంకట్, కోట అంజి, ఉర సైదులు, బొడ్డు సతీష్, రావుల రాజు, లింగయ్య, అంజి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల, గోవింద మాంబగారి కళ్యాణ మహోత్సవము

*భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):*



భువనగిరి మండలం చందుపట్ల గ్రామంలో ఉన్నటువంటి శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో శనివారం భూత, భవిష్యత్, వర్తమాన కాలజ్ఞానము రాసి నిర్వికల్ప జీవ సమాధిలో ఉన్న కలియుగ ప్రత్యక్ష దైవము శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, గోవిందమాంబ గారి కళ్యాణం, ఆరాధన పూజ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తంగేళ్లపల్లి గిరిధరాచారి, చిలుబోజు విజయ్ కుమార్ చారి, మూటకోడూరు రాజు చారి, మహంకాళి సురేష్ చారి, తంగళ్ళపల్లి బ్రహ్మాచారి, తంగళ్ళపల్లి నందు చారి, గాళ్ళ బండి నరసింహా చారి, తంగళ్ళపల్లి వెంకటాచారి, చిలుబోజు చారి, వెల్దుర్తి వంశీ చారి, రాళ్ల బండి సాయి చారి తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులు స్పాట్ అడ్మిషన్లు సద్వినియోగం చేసుకోవాలి

*కొండమల్లేపల్లి, మే 18 (ప్రభాతవార్త):*

విద్యార్థులు స్పాట్ అడ్మిషన్లు ఉపయోగించుకోవాలని ప్రాంతీయ సమన్వయ అధికారి, నల్లగొండ రీజియన్ కె.లక్ష్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన సంక్షేమ పాఠశాలల/కళాశాల అవంతిపురం మిర్యాలగూడ నందు ఈనెల 23న బాలురకు, 25వ తేదీన బాలికలకు స్పాట్ అడ్మిషన్లు జరుగుచున్నవి. గిరిజన సంక్షేమ పాఠశాలలో చదివి పదవ తరగతి పూర్తి అయిన విద్యార్థులకు, ఇతర ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఎస్టీ, ఎస్సీ, బీసీ, ఓసీ విద్యార్థులకు పదవ తరగతి సాధించిన జీపీఏ ప్రాతిపాదికన అడ్మిషన్లు ఇవ్వడం జరుగుతుంది. కౌన్సిలింగ్‌కు హాజరు అగు విద్యార్థులు తమ తమ అన్ని ఒరిజినల్ సర్టిఫికేట్స్‌తో హాజరు కావటమే కాకుండా,రెండు సెట్లు జీరాక్స్ కాపీలతో హాజరు కావాలని తెలిపారు. 4పాస్ పోర్టు సైజ్ ఫోటోలు కూడా వెంట తీసుకుని ఉదయం 9గంటలకు హాజరు కావాలని తెలిపారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ, హెచ్ఈసీ గ్రూపులలో ఉన్న ఖాళీ సీట్లకు గాను స్పాట్ అడ్మిషన్లు జరుగుతున్నాయని తెలిపారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

*కొండమల్లేపల్లి, మే 18 (ప్రభాతవార్త):*



రోడ్డు దాటుతుండగా కారు ఢీ కొట్టిన ఘటన కొండమల్లేపల్లి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. హైదరాబాద్ - నాగార్జునసాగర్ ప్రధాన రహదారిపై కొండమల్లేపల్లి వద్ద 16వ తేదీ గురువారం రాత్రి కారు కొట్టిన ఘటనలో సంకెళ్ల నారాయణ(65) మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నాగార్ కర్నూల్ జిల్లా తెలకపల్లి గ్రామానికి చెందిన సంకెళ్ల నారాయణ కొండమల్లేపల్లి సాగర్ రోడ్డులో గల హోటల్‌లో భోజనం చేసి రోడ్డు దాటుతుండగా సాగర్ నుండి హైదరాబాద్ వైపు వెళ్లుతున్న స్విఫ్ట్ కార్డు ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. దేవరకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించగా వైద్యుల సూచన మేరకు హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మృతుడి కుమారుడు సంకెళ్ల బీరయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామ్మూర్తి తెలిపారు.

## గొట్టిపర్తి వాసవి మాత ఆలయంలో భక్తుల ప్రత్యేక పూజలు

*తుంగతుర్తి, మే 18 (ప్రభాతవార్త):*



శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ మాత జయంతిని పురస్కరించుకని శనివారం రోజున మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామంలోని ఆలయంలో ఆర్యవైశ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ అమ్మవారిని పూజించిన వారికి సకల ఐశ్వర్య సుఖాలు పొందుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంల ఆర్యవైశ్యుల శంకరయ్య, గుమ్మడవెల్లి సోమన్న, గుండా రమేష్, మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రూప్-I ప్రిలిమినరీ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి

- పరీక్షా కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి
- తగిన పోలీసు బందో బస్తు ఏర్పాటుచేయాలి
- టీఎస్పీఎస్సీ చైర్మన్ మహేందర్‌రెడ్డి



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : జూన్ 9వ తేదీన జరగనున్న గ్రూప్-1 ప్రిలిమినరీ ఎగ్జామ్‌కు అధికారులందరూ పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని టీఎస్పీఎస్సీ చైర్మన్ మహేందర్‌రెడ్డి ఆదేశించారు. శనివారం గ్రూప్-1 ప్రిలిమినరీ ఎగ్జామ్‌కు సంబంధించిన ఏర్పాట్లపై అన్ని జిల్లాల కలెక్టర్లు, సీపీలు, ఎస్పీలు, డీసీపీ, ఏసీపీలతో టీఎస్పీఎస్సీ చైర్మన్ మహేందర్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాలోని కలెక్టర్ కార్యాలయం నుంచి అదనపు కలెక్టర్, డీఎస్‌ఓ పింకేష్‌కుమార్, ఏసీపీ పీఎన్‌ఓ. అంకిత్‌కుమార్ శంక్వార్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో టీఎస్పీఎస్సీ చైర్మన్ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ పరీక్ష ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా కలెక్టర్లు, ఎస్పీలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠినచర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అన్నివసతులు కల్పించాలని పేర్కొన్నారు. తగిన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని, ఈ మేరకు సీసీకెమెరాలను అమర్చాలని సూచించారు. సెల్‌ఫోన్లతోపాటు ఎలక్ట్రానిక్ సంబంధించిన వస్తువులను పరీక్ష కేంద్రాల్లోకి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించవద్దని ఆదేశించారు. ఓఎంఆర్ షీట్లు, ప్రశ్నపత్రాలను ఆయా పోలీస్ హెడ్‌క్వార్టర్లలో తగిన బందోబస్తుమధ్య ఉంచాలని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాలకు వాటిని పోలీసు ఎస్కార్ట్‌తో వాహనాల ద్వారా అత్యంత జాగ్రత్తగా తీసుకెళ్లాలని, సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరేలా చూడాలని సూచించారు. జూన్ 9న 10.30గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు. ఉదయం 9గంటల నుంచి అభ్యర్థులను కేంద్రాల్లోకి అనుమతించాలని, అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. అభ్యర్థులు, ఇన్విజిలేటర్లు సెల్‌ఫోన్లు తీసుకెళ్లకుండా ప్రత్యేక దృష్టి సారించాలని వివరించారు. పరీక్ష కేంద్రాల్లో కిటికీల వద్ద తగిన భద్రత సిబ్బందిని ఉంచాలని పేర్కొన్నారు. పరీక్షలకు సంబంధించి ఎలాంటి మాస్ కాపీయింగ్ పేపర్ లీకేజీ జరగకుండా పకడ్బందీగా వ్యవహరించాలని తెలిపారు. రీజనల్ కోఆర్డినేటర్స్, చీఫ్ సూపరింటెండెంట్లు పరీక్ష ముగిసే సమయం వరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా మాట్లాడుతూ జూన్ 9న గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష జరగనున్న నేపథ్యంలో జిల్లాలో 14పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే మొత్తం 3697మంది అభ్యర్థులు గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష రాయనున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు పరీక్షా కేంద్రాలు సీసీకెమెరాల పర్యవేక్షణలో ఉంటాయన్నారు. అదేవిధంగా పరీక్ష సమయంలో 144సెక్షన్ అమల్లో ఉంటుందని, పరీక్షా కేంద్రాలకు సమీపంలో ఉండే జిరాక్స్ సెంటర్లను మూసివేయాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, ఫర్నీచర్, టాయిలెట్స్ తదితర మౌలిక వసతులను కల్పించాలని అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరాదని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల్లో మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమావేశంలో జనగామ ఆర్డీవో కొమురయ్య, జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, రీజనల్ కోఆర్డినేటర్ నర్సయ్య, డీఈవో రాము, వివిధ శాఖల సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజు మృతి పట్ల సంతాపం

నార్కట్‌పల్లి, మే 18 ప్రభాతవార్త



మండల కేంద్ర 6వ వార్డు మాజీ వార్డు సభ్యులు బీజేపి దళిత మోర్చా జిల్లా కార్యదర్శి శేపూరి రాజు శుక్రవారం పాము కాటుకు గురై అకాల మరణం చెందారు.ఆయన మృతి పట్ల పలువురు నాయకులు సంతాపం తెలిపారు.మాజీ జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య రాజు మృతదేహానికి పూల మాలలు వేసి నావాళులు అర్పించారు.నివాళులు అర్పించిన వారిలో జాల సైదులు,తొలుసూరి నర్సింహ్మా, తదితరులు ఉన్నారు.

## ధరణి, ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తిచేయాలి



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : శనివారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ధరణి, ప్రజావాణి, మీసేవ పెండింగ్ దరఖాస్తులపై సమీక్షించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలన్నారు. అలాగే ధరణి పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. అదేవిధంగా మీసేవా పెండింగ్ దరఖాస్తులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈక్రమంలో ప్రతీరోజు ఈ పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియపై నివేదికను సమర్పించాలని తెలిపారు. సమావేశంలో ఆర్డీఓలు కొమురయ్య, వెంకన్న, ఈడీఎం దుర్గారావు, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఉపాధి కూలీలకు గాయాలు



బచ్చన్నపేట, మే 18 ప్రభాతవార్త : రోడ్డు ప్రమాదంలో ఉపాధి కూలీలకు గాయాలు అయిన సంఘటన శనివారం మండలంలోని మొండికుంట సమీపంలో జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం చిన్నరామన్‌చర్ల గ్రామానికి చెందిన గుండ శారద, కర్రె సిద్దులు, కర్రె పద్మ ఉపాధి పనులు ముగించుకుని ద్విచక్రవాహనంపై ఇంటికి వెళ్తున్నారు. ఈక్రమంలో జనగామ-సిద్దిపేట ప్రధాన రహదారి మొండికుంట వద్ద రోడ్ క్రాస్ చేస్తుండగా గోపాల్‌నగర్‌కు చెందిన వ్యక్తి తమ్మడపల్లి నుంచి బచ్చన్నపేటకు వస్తుండగా ద్విచక్రవాహనంతో టీవీఎస్ వాహనాన్ని ఢీకొట్టడంతో ముగ్గురికి గాయాలు అయ్యాయి. వెంటనే వారిని స్థానికులు జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించారు. అదేవిధంగా టీవీఎస్ ఎక్సెల్‌ను ఢీకొట్టిన వ్యక్తికి ప్రాథమిక చికిత్స అనంతరం హైదరాబాద్‌కు తరలించారు. జనగామ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఉపాధి కూలీలను ఎంపీడీవో రఘురామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి బుర్ర భానుచందర్ పరామర్శించారు. మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను ఎంపీడీఓ కోరారు.

## ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలకు తొలగనున్న అడ్డంకులు

- ఎమ్మెల్సీ కూర రఘోత్తము రెడ్డి

జనగామ టౌన్, మే 18 ప్రభాతవార్త : ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలకు అడ్డంకులు తొలగనున్నన్నట్లు ఎమ్మెల్సీ కూర రఘోత్తము రెడ్డి తెలిపారు. శనివారం పీఆర్‌టీయు టీఎస్‌జనగామ జిల్లా శాఖ ఆధ్వర్యంలో 2023-24సంవత్సరానికి పదవ తరగతి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను పీఆర్‌టీయుటీఎస్ జనగామ జిల్లా శాఖ అధ్యక్షుడు కోల్ల మహిపాల్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి, పీఆర్‌టీయుటీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు, గౌరవ అతిథులు పెద్ది వెంకటనారాయణ, వసంత మెమోరియల్ ట్రస్టు చైర్మన్, ఎంఈవో భగవాన్, డాక్టర్ కల్నల్ మాచర్ల భిక్షపతి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిధిలో 10/10జీపీఏ సాధించిన విద్యార్థులకు, మండల టాపర్స్‌కు వందశాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు 170మందిని ఘనంగా సన్మానించి ప్రతిభా పురస్కారం అవార్డులు అందించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించినందుకు విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. అదేవిధంగా ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులకు సంబంధించి ఉన్న అడ్డంకులన్నీ తొలగిపోయాయని, త్వరలోనే మల్టీజోన్ 2గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల పదోన్నతులు, స్కూల్ అసిస్టెంట్, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం పదోన్నతులు, పండిట్స్ పదోన్నతులు బదిలీలు నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లాప్రధాన కార్యదర్శి నూకల ఎల్లారెడ్డి, పసునూరి సోమనారాజు, ఐ.వెంకటరెడ్డి, పి.యాదగిరి, రాజా సురేందర్‌రెడ్డి, పుల్లారెడ్డి, రమేష్, దోనపాటి శ్రీనివాస్, అంజిరెడ్డి, రామచంద్రం, ఆంజనేయులు, సత్యనారాయణ, సంతోష్‌కుమార్, నరసింహులు, అనిల్‌కుమార్, శ్రవణ్, ప్రమోద్‌రెడ్డి, వెంకన్న, శ్రీనివాస్, ప్రవీణ్‌కుమార్, బికోజి, సీతారామయ్య, సురేష్‌రెడ్డి పాల్గొన్నారు.

# పల్లా జైలుకు పోవడం ఖాయం..!

- ప్రజలను చెరువులోనుంచి తీసి బావిలో వేసినట్లయ్యింది
- ముత్తిరెడ్డి పోయి పల్లా వచ్చాడు
- కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : దొంగ ఓట్లతో గెలిచిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి జైలుకు పోవడం ఖాయం అని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ఆరోపించారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం జిల్లాకేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో పట్టభద్రుల సన్నాహక సమావేశం నిర్వహించారు. సమావేశానికి డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అధ్యక్షత వహించగా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌తోపాటు అభ్యర్థి తీన్మార్ మల్లన్న ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ జనగామ ప్రజలను చెరువులోనుంచి తీసి బావిలో వేసినట్లయ్యిందని, దొంగ ఓట్లతో గెలిచిన పల్లా మీకు ఎమ్మెల్యే కానే కాదని, ఓడిపోయినా నైతికంగా గెలిచింది మాత్రం కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఇంతకాలం ఉన్న ముత్తిరెడ్డి పోయిందనుకుంటే ఇక పల్లా రాజేశ్వర్‌రెడ్డి వచ్చాడన్నారు. ఓట్లకోసం వచ్చే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని మూడు ఉమ్మడి జిల్లాలకు ఉన్న ఎమ్మెల్సీ పదవిని ఎందుకు వదిలేశాడో చెప్పాలని ప్రశ్నించారు. పట్టభద్రులు తన మొదటి ప్రాధాన్యత ఓటువేసి తనను ఆశీర్వదించాలని, మీ ఓటును వృధా చేయకుండా ఎప్పుడూ అండగా ఉంటానన్నారు. ఎమ్మెల్సీ బలమూరు వెంకట్ మాట్లాడుతూ ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త కష్టపడడంతో దొరల పాలన పోయిందన్నారు. దొంగ ఓట్లతోనే జనగామలో గెలువలేకపోయామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మూడునెలల ప్రజాపాలన కొనసాగాలి అంటే మల్లన్నను శాసనమండలికి పంపించాలన్నారు. జిల్లా ఎమ్మెల్సీ సమన్వయ కర్త భవాని రెడ్డి, కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న మహిళలు, యువకులు, వ్యాపారస్తులు తీన్మార్ మల్లన్న విజయంకోసం పనిచేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వ అరాచకాల గురించి ప్రజలకు తన మీడియా ద్వారా తెలియచేశారని, ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టినా తట్టుకుని నిలబడిన వ్యక్తి మల్లన్న అన్నారు. విద్యకు ప్రాధాన్యత ఉన్నది కాబట్టి మొదటి ప్రాధాన్యత ఓటు మల్లన్నకు వేయాలని కోరారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ కొండల్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, యూత్‌కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బనుక శివరాజ్‌యాదవ్, పట్టణ అధ్యక్షుడు చెంచారపు బుచ్చిరెడ్డి, మహిళ అధ్యక్షురాలు బడికె ఇందిర, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు అభిగౌడ్, జక్కుల వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో బీజేపీ ప్రభంజనం

## కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి



**భువనగిరి ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ప్రభంజనం విస్తుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి అన్నారు. శనివారం భువనగిరి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పాశం భాస్కర్ అధ్యక్షతన స్థానిక వివేరా హోటల్‌లో ఈ నెల 27వ తేదీన జరగబోయే ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా ఆయన హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబించిన ప్రజా వ్యతిరేక విధానాలు బీజేపీకి కలిసి వచ్చాయన్నారు. మండుటెండలను సైతం లెక్కచేయకుండా కార్యకర్తలు సమిష్టి కృషితో భువనగిరి పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ గెలుపుకి బాటలు వేశారని, అదే స్ఫూర్తితో రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో కూడా ప్రతి కార్యకర్త అభ్యర్థిగా భావించి ఓటర్లను కలిసి వారి మొదటి ప్రాధాన్యత ఓటును బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి వేసేలాగా అభ్యర్థించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు, భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు వెంకటేష్ నేత, గంగిడి మనోహర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ జనార్ధన్ రెడ్డి, నల్గొండ జిల్లా అధ్యక్షులు వర్షిత్ రెడ్డి, రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి ధనంజయ, భువనగిరి పార్లమెంట్ ప్రబారి పాపారావు, భువనగిరి పార్లమెంట్ కన్వీనర్ బందారపు లింగస్వామి, ఎమ్మెల్సీ ఉపాయక పొలిటికల్ కోఆర్డినేటర్ తాడూరి శ్రీనివాస్, భువనగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎన్నం శివకుమార్, ఉట్కూరి అశోక్ గౌడ్, చందా మహేందర్, జిల్లా అధికార ప్రతినిధి అక్కతోట రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష



**భువనగిరి ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే అధికారులతో శనివారం సమీక్షించారు. కౌంటింగ్ కేంద్రంలో ఫర్నీచర్ ఏర్పాట్లు, పత్రాల సీలింగ్, వివిధ దశలలో కావలసిన సిబ్బంది నియామకం, ఉత్తర్వులు, స్కానింగ్ పనులు, లేబర్, సూపర్వైజర్ల ఏర్పాట్లపై, కంప్రెద్రాలలో కావలసిన వసతులు ఇంటర్నెట్, పవర్ సప్లయ్, త్రాగునీరు, టాయ్లెట్స్, టెంట్లు, బ్రేక్ఫాస్ట్, లంచ్, స్నాక్స్ తదితర ఏర్పాట్లు, కౌంటింగ్ స్టాఫ్ ర్యాండమైజేషన్ శిక్షణ, తదితర కార్యక్రమాల పట్ల తీసుకోవాల్సిన చర్యలను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పీ.బెన్షాలోమ్, రెవెన్యూ డివిజనల్ అధికారులు అమరేందర్, శేఖర్ రెడ్డి, భువనగిరి మున్సిపల్ కమీషనర్ రామాంజనేయులు రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి కె.నారాయణ రెడ్డి, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ రామ్మూర్తి, డి.టి.సురేష్, ఆర్.ఐ.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్

### జూన్ 5 నాటికి పంపిణీ

### జిల్లాలో 53,234 మంది విద్యార్థులకు రెండు జతలు

### జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు



**ప్రభాతవార్త, సూర్యాపేట :** ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్ అందజేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. శనివారం సూర్యాపేట జమ్మిగడ్డలో గల గోపాలపురం కుట్టు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. జూన్ 5వ తేదీ కల్లా ప్రతి విద్యార్థికి ఇక జత అందజేస్తున్నట్లు కలెక్టర్ కలెక్టర్ పేర్కొన్నారు. ఇక్కడ 2255 మంది పిల్లలకు యూనిఫార్మ్ కుట్టి అందజేయనున్నట్లు ఏపీడి రామ్ సురేష్ కలెక్టరుకు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళా స్వశక్తి కుట్టు కేంద్రాల ఏర్పాటు చేసింది అలాగే ఎస్ హెచ్ జి మహిళల ద్వారా నే స్కూల్ యూనిఫామ్స్ కుట్టించి ప్రభుత్వ పాఠశాలలకు సప్లై చేయడం జరుగుతుందని, దీనివల్ల మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని ఉద్దేశంతో ప్రభుత్వం మహిళా స్వయం శక్తి ద్వారా పిల్లల యొక్క యూనిఫార్మ్స్‌ను కుట్టించడం జరుగుతుందని దీనివల్ల మహిళలు ఉపాధి కొరకు బయటకు వెళ్లే అవసరం లేకుండా మంచి అవకాశం ప్రభుత్వం కల్పించిందని అందరూ సద్వినియోగం చేసుకొని, నాణ్యమైన మెటీరియల్ వాడుతూ యూనిఫామ్ కుట్టాలని కలెక్టర్ తెలిపారు. కేంద్రంలో యూనిఫార్మ్స్ కుడుతున్న ఫాజియా అన్నపూర్ణలో కలెక్టరన మాట్లాడుతూ ఈ అవకాశం ప్రభుత్వం కల్పించడం వలన ఎంత ఉపాధి పొందుతున్నారో అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని 53,234 విద్యార్థులకు జూన్ 12 నాటికి రెండు జతలు యూనిఫార్మ్స్ 1,06,468 యూనిఫార్మ్స్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా అందజేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మధుసూదన్ రాజు, అడిషనల్ డిఆర్డిఓ సురేష్, డిపిఎం ఆంజనేయులు, ఏపీఎం వెంకయ్య, సీసీలు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# భగవద్గీత పోటీల్లో బంగారు పతకం




**ప్రభాతవార్త, సూర్యాపేట:**

సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన బోనగిరి నాగలక్ష్మి మైసూర్‌లోని గణపతి సచ్చిదానంద స్వామీజీ చేతుల మీదుగా బంగారు పతకం తీసుకున్నారు. ఇటీవల ఆన్లైన్ ద్వారా భగవద్గీత పై కర్ణాటక రాష్ట్రం మైసూర్‌లోని గణపతి సచ్చిదానంద స్వామి దత్త పీఠం ఆశ్రమ వారు నిర్వహించిన పరీక్షల్లో 800 మంది సాధకులు పాల్గొన్నారు. 25 నిమిషాల్లో భగవద్గీతలోని 18 అధ్యాయాలు ధారాళంగా చెప్పడంతో బంగారు పతకం వరించిందని నాగలక్ష్మి తెలిపారు.

# సభలు ర్యాలీల నిర్వహణకు అనుమతి తీసుకోవాలి

## ఎస్పీ రాహుల్ హెగ్డే



**ప్రభాతవార్త, సూర్యాపేట:** నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళిని పాటించాలని, సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించే ముందు సంబంధిత అధికారుల అనుమతి తీసుకోవాలని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే తెలిపారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లో ఉంటుంద న్నారు. అభ్యర్థుల ప్రసంగాలలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయరాదన్నారు. ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురి చేయవద్దన్నారు. ముందస్తు అనుమతి లేకుండా ఇండ్ల గోడలపై రాతలు రాయవద్దని, హోర్డింగులు ఏర్పాటు చేయవద్దని అన్నారు. సోషల్ మీడియాలో ఇతరులను కించపరిచే పోస్టులు పెట్టవద్దన్నారు. ఎన్నికలకు సంబంధించి పిర్యాదులు చేయాలనుకుంటే సి విజిల్ యాప్‌ను ఉపయోగించుకోవచ్చు అన్నారు.

# నేరేడుచర్లలో పోలీసుల పేరుతో సైబర్ నేరం

### ఫేక్ కాల్ చేసి రూ.75 వేల టోకరా

### హలో నేను ఏఎస్ఐని మాట్లాడుతున్న అంటూ ఘరానా మోసం



**నేరేడుచర్లటౌన్ మే 18 ప్రభాతవార్త :** హలో నేను ఏఎస్ఐని మాట్లాడుతున్న... మా ఎస్ఐగారి కూతురికి ప్రమాదం జరిగింది. పరిస్థితి సీరియస్‌గా ఉంది అంటూ మీకు రూ.75 వేలు పంపిస్తున్నా వెంటనే వెంటనే ఫోన్ పే ద్వారా నాకు తిరిగి ఆ మొత్తాన్ని పంపండి అంటూ ఫేక్ కాల్ చేసి ఇరువురు వ్యక్తులను మోసగించి ఓ గుర్తు తెలియని అగంతకుడు సైబర్ నేరానికి పాల్పడిన సంఘటన నేరేడుచర్లలో జరిగింది. ఈ ఘరానా మోసానికి సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. శుక్రవారం రాత్రి నేరేడుచర్లలోని ఒక బంక్ యజమానికి నేను ఏఎస్ఐని మాట్లాడుతున్నానని ఫోన్ వచ్చింది. మా ఎస్ఐ కూతురికి యాక్సిడెంట్ అయింది. నా దగ్గర నగదు మాత్రమే ఉంది. రూ.75 వేలు పంపుతున్నాను. నా అకౌంట్‌లోకి ఫోన్ పే ద్వారా పంపండి అని ఫోన్ వచ్చింది. దీంతో ఆ బంక్ యజమాని నా వద్ద ఫోన్ పే లేదని సమాధానం చెప్పడంతో మీకు తెలిసిన వారి నుండి పంపించండని ఆదేశించాడు. దీంతో సదరు బంక్ యజమాని పట్టణానికి చెందిన మిత్రుడి నెంబర్ ఇచ్చాడు. అగంతకుడు మిత్రుడి నెంబర్‌కు ఫోన్ చేయగా ఆ మిత్రుడి వద్ద సరిపోను మొత్తం లేకపోవడంతో మరో వ్యక్తిని పిలిపించుకొని ఇరువురు ఫోన్ పే ద్వారా అగంతకుడు ముందే సేకరించి పెట్టుకున్న మరో పెట్రోల్ బంక్ సిబ్బంది అకౌంట్‌కు పంపించాల్సిందిగా చెప్పగా రూ.75 వేలను పంపించారు. తిరిగి అగంతకుడు పెట్రోల్ బంక్ సిబ్బందికి ఫోన్ చేసి నీకు ఖాతాకు డబ్బు చేరిందని నువ్వు నేను పంపిన ఖాతా నెంబర్‌కు పంపాలని చెప్పగా ఖాతా నెంబర్‌కు డబ్బులు పోకపోవడంతో నేను పంపిన క్యూ ఆర్ కోడ్‌కు డబ్బు పంపమని చెప్పగా పంపించాడు. డబ్బు వచ్చిన వెంటనే అగంతకుడు క్యూ ఆర్ కోడ్‌నెంబర్‌ను డిలీట్ చేయడం గమనించదగ్గ విషయం. ఏఎస్ఐ పంపిస్తానన్న డబ్బు రాకపోవడంతో తాము మోసపోయామని గ్రహించి 1930 సైబర్ క్రైంకు ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. సుమారు నెలరోజుల క్రితం స్థానిక హుజూర్‌నగర్ రోడ్డులో ఉన్న జగదంబ వెంకటేశ్వర బంక్‌లో కూడా ఈ విధంగానే రూ.30 వేలకు టోకరా వేయగా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బంక్ సిబ్బంది తెలిపారు. ఈ విషయమై నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్‌నాయక్ మాట్లాడుతూ ఫేక్ కాల్స్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఎవరు మోసానికి గురికావద్దని, మోసపోయామని గ్రహిస్తే వెంటనే 1930 నెంబర్‌కు ఫోన్ చేసినట్లయితే బ్యాంకులో ఆ ఖాతాను నిలుపుదల చేసే అవకాశం ఉందని వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు.